


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL   ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి   శనివారం 17 జూలై 2021   సంపుటి : 02   సంచిక :353   పేజీలు : 4   వెల : రూ 3-00


## ప్రకృతిని పరి రక్షించుకుందాం - ఆరోగ్యంగా జీవిద్దాం

హైదరాబాద్: ప్రకృతి పరిరక్షణ ప్రజాఉద్యమంగా రూపుదాల్చాల్సిన అవసరం ఉందని భారత గౌరవ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. ప్రకృతి పరిరక్షణను, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యకరమైన భవిష్యత్ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. శుక్రవారం హైదరాబాద్ ముచ్చింతల్ స్వర్ణభారత్ ట్రస్ట్ లో కొనసాగుతున్న వివిధ శిక్షణా కార్యక్రమాలను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించిన ఆయన, నాలుగో పారిశ్రామికీకరణ నేపథ్యంలో అవసరమైన నూతన నైపుణ్యాలతో యువత తమను తాము తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. అంతకు ముందు స్వర్ణ భారత్ ట్రస్ట్ ప్రాంగణంలో మొక్కను నాటారు. భవిష్యత్ భారత నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమన్న ఉపరాష్ట్రపతి, నైపుణ్యం కలిగి ఉన్న యువతరమే నవ్యభారతాన్ని సమగ్రంగా నిర్మించగలరని అభిలషించారు. ఇందు కోసమే స్వర్ణభారత్ ట్రస్ట్ లో నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామన్న ఆయన, స్వర్ణభారత్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాల వెనుక తమ మిత్రుల సహకారం ఎంతో ఉందని, వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఫలితాన్ని పొందడానికి ఎంత శ్రద్ధాసక్తులు చూపిస్తారో, ఆ ఫలితాన్ని పొందడానికి ఉపయోగించే పద్ధతుల విషయంలో కూడా అంతే శ్రద్ధను చూపించాలన్న వివేకానందుని సూక్తిని ఉటంకించిన ఉపరాష్ట్రపతి, శ్రద్ధాసక్తులే భవిష్యత్ జీవితాన్ని నిర్దేశిస్తాయని, అందుకే ఇష్టపడి, కష్టపడితే నష్టపోయేది లేదని తెలిపారు. రోజురోజుకీ పెరుగుతున్న శాస్త్రసాంకేతిక ప్రగతి అన్ని రకాల వృత్తి వర్గాల నుంచి నైపుణ్యాన్ని ఆశిస్తోందన్న ఆయన, ఈ పరిస్థితుల్లో ఆర్థికరంగం పాతతరహాలో మనుగడ సాగించలేని స్థితి వచ్చిందని తెలిపారు. గత మూడు పారిశ్రామిక విప్లవాల్లో ఉన్న నైపుణ్యాలు నాలుగో పారిశ్రామిక విప్లవంలో పూర్తిగా మారుతాయన్న గ్లోబల్ బిజినెస్ కో ఎవల్యూషన్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ నివేదిక గురించి ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, కేంద్రప్రభుత్వం ప్రకటించిన నూతన విద్యావిధానంలో నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట వేశారని, స్కిల్ ఇండియా లాంటి పథకాలు సైతం ఈ బాధ్యతను తలకెత్తుకున్నాయని తెలిపారు. ప్రభుత్వ చేస్తున్న కార్యక్రమాలు మాత్రమే సరిపోవన్న ఆయన, విధాన నిర్ణేతలు, ఆర్థిక నిపుణులు, రాజకీయ నాయకులు దేశ భవిష్యత్ కోసం యువతను నైపుణ్యం వైపు నడిపించాలని, అదే సమయంలో పరిశ్రమలు సైతం తమకు కావలసిన నైపుణ్యాలతో యువతను తీర్చిదిద్దాలని సూచించారు. గత కొన్నేళ్ళుగా సునామీలు, భూకంపాలు, కొండచరియలు విరిగిపడడం లాంటి ఎన్నో ప్రకృతి విపత్తులను చూస్తున్నామన్న ఉపరాష్ట్రపతి, భూతాపం పెరిగిపోవడం, అడవుల్లో కార్చిచ్చులు, తీవ్రమైన కరువులు, వడగాలులు, తుఫానులు, వరదలు, అకాల వర్షాలు, మంచు పర్వతాలు కరగడంతో పాటు సముద్ర మట్టాలు పెరగడం వంటి పర్యావరణ విపత్కర మార్పులను ప్రస్తావించారు. అడవుల నరికివేత కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందన్న ఆయన, వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువుల పరిమాణం పెరుగుతోందని తెలిపారు. చెరువులు, నదులు వంటి వాటిని ఆక్రమించుకోవడం కారణంగా వరదల ద్వారా ప్రకృతి ప్రకోపాన్ని మనం అనుభవిస్తున్నామని పేర్కొన్న ఉపరాష్ట్రపతి, మానవ తప్పిదాల కారణంగానే భూతాపం పెరుగుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని, అభివృద్ధి చెందే క్రమంలో పర్యావరణాన్ని కూడా కాపాడుకోవాలనే విషయాన్ని కూడా అర్థం చేసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీల నుంచి పార్లమెంటు వరకు ప్రతి ఒక్కరూ ప్రకృతి పరిరక్షణలో భాగస్వామ్యం వహించాలన్న ఉపరాష్ట్రపతి, పర్యావరణ కాలుష్యానికి పాల్పడుతున్న వారిపైనా కఠినంగా వ్యవహరించాల్సిందేనన్నారు. కార్పొరేట్ సంస్థలు తమ సి.ఎస్.ఆర్. నిధుల్లో ఒక వాటాను పూర్తిగా పర్యావరణ పరిరణ కోసం కేటాయించాలన్న ఆయన, ఇందు కోసం ఎన్జీవోలు చొరవ తీసుకుని పాఠశాల స్థాయి నుంచే పర్యావరణ స్పృహ కల్పించే దిశగా కృషి జరగాలన్నారు. మానవుడికి, ప్రకృతికి మధ్య పరస్పర ఆధారిత వ్యవస్థ ఆవశ్యకతను కరోనా మహమ్మారి మనకు మరోసారి గుర్తు చేసిందన్న ఉపరాష్ట్రపతి, భూమిపై ఉన్న జీవజాతితో కలిసి జీవించడం ద్వారానే మానవజాతి మనుగడ సాధ్యమైందని తెలిపారు. మనం చేసే పనికి మన భవిష్యత్ తరాలు బాధపడకూడదనే పర్యావరణ స్పృహ మనకుండాలని దిశానిర్దేశం చేసిన ఉపరాష్ట్రపతి, పర్యావరణ పరిరక్షణకు మనమంతా ట్రస్టీలుగా ఉండాలన్న జాతిపిత గాంధీజీ మాటలను గుర్తు చేశారు. ఈ దిశగా చారిత్రకమైన ‘పారిస్ ఒప్పందాన్ని’ తీసుకురావడంలో భారతదేశం కీలక భూమిక పోషించిందన్న ఆయన, అంతర్జాతీయ సౌరకూటమి ఏర్పాటులో మన దేశం కీలక పాత్ర పోషించిందని, ఈ దిశగా చొరవ తీసుకున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ అభినందనీయులని పేర్కొన్నారు. ముఖ్యంగా పర్యావరణ




పరిరక్షణలో యువత పాత్ర కీలకమన్న ఉపరాష్ట్రపతి, భావితరాలకు ఆదర్శంగా ప్రకృతిని సంరక్షించుకుంటూ, నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. పర్యావరణానికి మనం దూరమోతూ వస్తున్న నేపథ్యంలో ముప్పిరిగొంటున్న వ్యాధుల గురించి ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, 21వ శతాబ్ధంలో దగ్గరున్న వస్తువులను మాత్రమే చూడగలిగే మయోపియా వ్యాప్తి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు మాటల సందర్భంలో ఈ వ్యాధి గురించి తెలిపారని, 2050 నాటికి సగం ప్రపంచ జనాభా ఈ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందన్న వైద్యుల హెచ్చరికల నేపథ్యంలో నాలుగు గోడల మధ్య జీవన విధానానికి స్వస్థి చెప్పి, ప్రకృతికి మరింత దగ్గర కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు శ్రీ జి.ఎన్.రావు, ఆస్పత్రి భావి ఛైర్మన్ డా. ప్రశాంత్ గర్గ్, స్వర్ణభారత్ ట్రస్ట్ అధ్యక్షులు చిగురుపాటి కృష్ణ ప్రసాద్, కార్యదర్శి సుబ్బారెడ్డి, మల్లారెడ్డి విద్యాసంస్థల కోశాధికారి భద్రారెడ్డి, స్వర్ణభారత్ ట్రస్ట్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు రాష్ట్రాల సీఎంలతో ప్రధాని మోదీ సమావేశం

న్యూఢిల్లీ : కరోనా కేసులు అధికంగా వెలుగుచూస్తున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, ఒడిషా, కేరళ రాష్ట్రాల సీఎంలతో ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. మొత్తం కేసుల్లో 80 శాతం ఈ రాష్ట్రాల నుంచే వెలుగుచూస్తుండటంతో ఆయా రాష్ట్రాల్లో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. థర్డ్ వేవ్ ముంచుకొస్తుందనే ఆందోళనల నేపథ్యంలో ప్రజలు కరోనా నిబంధనలను విధిగా పాటించాలని కోరారు. కేసుల సంఖ్య తగ్గు తున్నదనే అలసత్వం పనికిరాదని సూచిం చారు. మనం థర్డ్ వేవ్ దేశాన్ని తాకుతు ందనే అంచనాల నడుమ ఉన్నామని, 80 శాతం కేసులు ఈ రాష్ట్రాల్లోనే నమోదవు తున్న క్రమంలో సెకండ్‌వేవ్ ఆరంభంలో ఉన్న పరిస్థితి ప్రస్తుతం నెలకొందని పేర్కొన్నారు. థర్డ్ వేవ్ ముంచెత్తనుందనే అంచనాల నడుమ కేసుల భారం అధికంగా ఉన్న



రాష్ట్రాలు వైరస్ వ్యాప్తి కట్టడికి కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. పరీక్షలు నిర్వహించడం, కాంటాక్టు ట్రేసింగ్, చికిత్స, వ్యాక్సినేషన్‌లపై దృష్టిసారించాలని అన్నారు. కేంద్రం ఇటీవల ప్రకటించని కొవిడ్ అత్యవసర ప్యాకేజ్ నిధులను ఉపయోగించుకుని రాష్ట్రాలు తమ ఆరోగ్య మౌలిక వసతులను మెరుగుపరుచు కోవాలని ప్రధాని సూచించారు. ఇక శుక్రవారం దేశవ్యాప్తంగా 38,949 కేసులు నమోదవగా మరణాలు 100 రోజుల కనిష్టస్థాయిలో 542గా నమోదయ్యాయి.

## కోవిడ్ నివారణలో రాష్ట్రానికి అందిస్తున్న సహాయానికి కృతజ్ఞతలు: సీఎం జగన్





ఢిల్లీ: దక్షిణాది రాష్ట్రాల సీఎంలతో ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. కోవిడ్ పరిస్థితి, వ్యాక్సినేషన్ అంశాలపై ప్రధాని సమీక్ష చేపట్టారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. కరోనా థర్డ్ వేవ్ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ‘‘కోవిడ్ నివారణలో రాష్ట్రానికి అందిస్తున్న సహాయానికి కృతజ్ఞతలు. రాష్ట్ర విభజన వల్ల వైద్యపరంగా మౌలిక సదుపాయాల సమస్యను ఎదుర్కొన్నాం. అత్యాధునిక వైద్య సదుపాయాలు రాష్ట్రంలో లేవు. రాష్ట్ర విభజన వల్ల హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలు ఏపీలో లేవు. అయినా సరే కోవిడ్‌ను ఎదుర్కోవడంలో చెప్పుకోదగ్గ పనితీరు కనబరిచాం. రాష్ట్రంలో ఏర్పాటు చేసుకున్న గ్రామ,

### కరోనా థర్డ్ వేవ్ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ

వార్డు సచివాలయాలు కరోనా వైరస్ విస్తరణను అడ్డుకోవడంలో సమర్థవంతంగా పనిచేశాయి. ఇప్పటివరకు 12 సార్లు ఇంటింటికీ ఫీవర్ సర్వే చేశాం. లక్షణాలు ఉన్నవారిని గుర్తించి, ఫోకస్‌గా టెస్టులు చేశాం. దీనివల్ల కోవిడ్ విస్తరణను అడ్డుకోగలిగాం. వ్యాక్సినేషన్ అనేది కోవిడ్‌కు సరైన పరిష్కారం. దీనికి సంబంధించి కొన్ని సూచనలు చేయదలుచుకున్నాను. కాగా రాష్ట్రానికి 1,68,46,210 వ్యాక్సిన్ డోసులు వచ్చాయి. వీటితో 1,76,70,642 మందికి వ్యాక్సిన్లు ఇచ్చాం. వ్యాక్సినేషన్‌లో మంచి విధానాల వల్ల ఇచ్చినదానికన్నా ఎక్కువ మందికి వేయగలిగాం. జూలై నెలలో 53,14,740 వ్యాక్సిన్లు మాత్రమే రాష్ట్రానికి కేటాయించారు. జూలై నెలలో ప్రైవేటు ఆస్పత్రులకు 17,71,580 వ్యాక్సిన్లను కేటాయించారు. కాని క్షేత్రస్థాయిలో చూస్తే వారికి కేటాయించిన వ్యాక్సిన్లను పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోతున్నారు. జూన్ నెలలో ప్రైవేటు ఆస్పత్రుల ద్వారా వ్యాక్సినేషన్ చేయించుకున్న వారి సంఖ్య కేవలం 4,20,209 మాత్రమే. ప్రైవేటు ఆస్పత్రుల్లో వినియోగించకుండా ఉండిపోయిన స్టాకు కోటాను తిరిగి రాష్ట్రానికి కేటాయించాలని కోరుతున్నాం. రాష్ట్రం మరింత వేగంగా వ్యాక్సిన్లు ఇవ్వడానికి ఇది దోహదపడుతుంది. కోవిడ్ నివారణలో మీ సలహాలు, సూచనలు, మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు సాగుతాం’’ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ఆళ్ల నాని, హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత, డీజీపీ గౌతం సవాంగ్, ఇంటెలిజెన్స్ చీఫ్ కె వి రాజేంద్రనాథ్ రెడ్డి, కోవిడ్ టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ ఎం టీ కృష్ణబాబు, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి (కోవిడ్ మేనిజిమెంట్ అండ్ వాక్సినేషన్) ఎం రవిచంద్ర, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఏపీలో కొత్తగా 2,345 కరోనా కేసులు

అమరావతి: గడిచిన 24 గంటల్లో ఏపీలో కొత్తగా 2,345 కరోనా కేసులు నమోదయ్యాయి.



ఈ రోజు నమోదయిన కేసులతో కలిపి రాష్ట్రంలో 19,34,450కి కరోనా కేసులు చేరాయి. 24 గంటల్లో కరోనాతో 16 మంది మృతి చెందారు. ఇప్పటివరకు కరోనాతో 13,097 మంది మృతి చెందారు. ప్రస్తుతం ఏపీలో 24, 854 యాక్టివ్ కేసులున్నాయి. కరోనా నుంచి కోలుకుని 18,96,499 మంది రికవరీ అయ్యారు. ఏపీలో 24 గంటల్లో 3,001 మంది రికవరీ అయ్యారు. గుంటూరు జిల్లాలో ముగ్గురు, విశాఖ జిల్లాలో ఒకరు మృతి కరోనాతో మృతి చెందారు. అనంతపురం, చిత్తూరు, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల్లో ఇద్దరు చొప్పున మృతి చెందారు. కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో ఇద్దరు చొప్పున మృతి చెందారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వైసీపీ పరోక్ష సహకారం: కొల్లురవీంద్ర

అమరావతి: వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు జగన్‌కు సామంతులుగా పనిచేస్తున్నారని మాజీ మంత్రి



కొల్లురవీంద్ర అన్నారు. ప్రజల నుంచి దోచుకున్న దాంట్లో సగం సీఎంకు కప్పం కడుతున్నారని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వైసీపీ పరోక్షంగా సహకరిస్తోందని ఆరోపించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తూతూమంత్రంగా తీర్మానం చేసి చేతులు దులుపుకున్నారని మాజీ మంత్రి కొల్లురవీంద్ర మండిపడ్డారు.

## ఎంతో చర్చించాకే బోర్డుల పరిధి నిర్ణయించాం




ఢిల్లీ: కృష్ణా, గోదావరి బోర్డుల పరిధి, నిర్వహణ మార్గదర్శకాలపై గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చే ముందు ఎంతో చర్చించామని.. అన్ని అంశాలు, అందరి వాదనలు పరిగణనలోకి తీసుకున్నాకే బోర్డుల పరిధి నిర్ణయించామని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ అధికారులు స్పష్టం చేశారు. బోర్డుల పరిధి, నిర్వహణ మార్గదర్శకాలపై గురువారం రాత్రి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. గెజిట్‌పై కేంద్ర జల్‌శక్తి శాఖ అధికారులు దిల్లీలో మీడియాతో మాట్లాడారు. గెజిట్ నోటిఫికేషన్‌లోని అంశాలను వివరించారు. ‘‘విభజన చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వాటా పంపిణీ జరుగుతుంది. సెక్షన్ 84 ప్రకారం అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటైంది. అపెక్స్ కౌన్సిల్‌లో కేంద్ర జల్‌శక్తి శాఖ, ఇరు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా ఉన్నారు. 2016లో తొలిసారి అపెక్స్ కౌన్సిల్ సమావేశమైంది. ఆ సమయంలో కమిటీ సరైన నిర్ణయం తీసుకోలేకపోయింది. 2020 అక్టోబర్ 6న అపెక్స్ కౌన్సిల్ మరోసారి భేటీ అయింది. 2014 నుంచి బోర్డుల పరిధిపై కసరత్తు జరుగుతోంది. సీడబ్ల్యూసీతో సుదీర్ఘ సంప్రదింపుల తర్వాత తుది నిర్ణయం తీసుకున్నాం. ఎంతో ఆలోచించిన తర్వాతే ప్రతి పదం, ప్రతి వాక్యం రాశాం. ఏపీ పునర్ విభజన చట్టం మేరకే నిర్ణయాలు తీసుకున్నాం. నోటిఫికేషన్ ప్రకారం బోర్డుల నిర్వహణ వ్యయాన్ని రెండు రాష్ట్రాలు సమానంగా భరించాల్సి ఉంటుంది. నోటిఫికేషన్ ఇచ్చిన 60 రోజుల్లోగా రూ.200 కోట్లు చొప్పున డిపాజిట్ చేయాలి. బోర్డుల నిర్వహణ, నిధులు, వనరుల కొరత రాకూడదు. ఏది ఆమోదం పొందిన ప్రాజెక్టో.. ఏది ఆమోదం పొందలేదో గెజిట్‌లో నిర్వచించాం. బి-పార్ట్ షెడ్యూల్‌లో ఉన్నంత మాత్రాన ఆమోదం పొందినట్లు భావించొద్దు. నోటిఫికేషన్‌లోని షెడ్యూల్-2 పూర్తిగా బోర్డుల పరిధిలోనే ఉంటుంది. షెడ్యూల్-3లో ఇప్పుడు ఉన్నట్లే రాష్ట్రాల పర్యవేక్షణ కొనసాగుతుంది. కృష్ణా, గోదావరి బోర్డుల సూచన మేరకే నిర్ణయాలు తీసుకోవాలి. ఇరు రాష్ట్రాల అవసరాలు, ప్రతిపాదనల మేరకు నీటి విడుదల ఉంటుంది.

## తెలంగాణ నా గడ్డ.. ఇది రియాలిటీ: షర్మిల



హైదరాబాద్: దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముమ్మాటికీ తెలంగాణ వ్యతిరేకి కాదని వైఎస్సార్‌టీపీ అధినేత వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ తెలంగాణకు మంచి చేశారా..ద్రోహం చేశారా..గ్రామాలకు వెళ్లి అడగాలని అన్నారు. వైఎస్ చనిపోయాకే తెలంగాణ మలిదశ ఉద్యమం మొదలైందని తెలిపారు. మా నాన్న ప్రేమించిన తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతోందని షర్మిల అన్నారు. “తెలంగాణ నా గడ్డ.. ఇది రియాలిటీవవ అని తెలిపారు. ప్రజల కోసం నిలబడే.. పోరాడే పార్టీ వైఎస్సార్ టీపీ అని స్పష్టం చేశారు. అలిగితే పుట్టింటికి వెళ్లకుండా పార్టీ పెడతామా అని ప్రశ్నించారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం జరుగుతుందా అని నిలదీశారు. తెలంగాణలో పార్టీ పెట్టాల్సిన అవసరం ఉంది.. పెట్టామని వైఎస్సార్ టీపీ అధినేత తెలిపారు. కృష్ణా జలాల అంశాలను కేసీఆర్ ఏనాడైనా సీరియస్‌గా తీసుకున్నారా అడిగారు. సమావేశాలకు పిలిస్తే పోవాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు దక్కాల్సిన చుక్క నీటిబొట్టును వదులుకోమని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

శనివారం 17 జూలై 2021


## కృష్ణా వివాదాలకు ఫుల్ స్టాప్ ఎప్పుడు

కృష్ణా జల వివాదాల్లో రెండు రాష్ట్రాల ప్రీ ప్లాన్? మరింత బలపడుతోంది. జల వివాదం మళ్లీ కోర్టుకెక్కింది. కోర్టులో పిటిషన్?ఉండగా ఎటూ తేల్చలేమని స్పష్టం చేయడంతో తెలంగాణ పిటిషన్?ఉపసంహరించుకున్న దరిమిలా? కేంద్రాన్ని కాదంటూ ఏపీ సుప్రీం కోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. దీంతో జల వివాదాలు ఇక కొనసాగినట్టేనని భావిస్తున్నారు. రెండు రాష్ట్రాలు సమిష్టి వ్యూహంతో ఈ జల రాజకీయాలకు దిగుతున్నాయనే విమర్శలున్నాయి. కోర్టులో పిటిషన్లతో ఏండ్ల తరబడి వివాదం సాగుతుందని, దీంతో రెండు రాష్ట్రాల్లో జల వివాదాలను రెచ్చగొట్టి లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తున్నారంటూ ఆరోపణలు విన్పిస్తున్నాయి.గత ఏడాది అక్టోబర్? 6న జరిగిన అపెక్స్?సమావేశంలో ఇరు రాష్ట్రాల సీఎంలు జల వివాదాలపై ఒప్పందానికి వచ్చినట్లే చేశారు. నీటి కేటాయింపుల్లో తెలంగాణ ప్రాంత వాదనలను బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ వినాలని, ఒక నీటి సంవత్సరంలో వినియోగించుకోని వాటానీటిని కొత్త ఏడాదికి క్యారీ ఫార్వర్డ్ చేయాలని అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో సీఎం కేసీఆర్? వివరించారు. కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ నేతృత్వంలో జరిగిన అపెక్స్‌లో జల వివాదాల పరిష్కారాన్ని ట్రిబ్యునల్‌కు బదలాయించాలన్నారు.అయితే ఈ వివాదం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున తామేమీ చేయలేమని కేంద్ర మంత్రి పేర్కొనడంతో.. పిటిషన్‌ను ఉపసంహరించుకుంటే వివాదాలను ప్రస్తుత ట్రిబ్యునల్‌కు అప్పగించడం లేదా కొత్త ట్రిబ్యునల్‌కు బదలాయించి పరిష్కరించడంపై నిర్ణయం తీసుకుంటామని, ఇందుకు ఇరు రాష్ట్రాలు ఒప్పుకోవాలంటూ సూచించారు. దీంతో తాము పిటిషన్‌ను ఉపసంహరించుకొంటామని సీఎం కేసీఆర్ ప్రకటించి, గత నెల 9న పిటిషన్?ను ఉపసంహరించుకుంది. దీన్ని ఉపసంహరించుకున్నట్లు కేంద్రానికి సైతం లేఖ రాసింది.ప్రస్తుతం జల వివాదాల నేపథ్యంలో రెండు రాష్ట్రాలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నట్లు చేస్తున్నాయి. కానీ వ్యూహాత్మకంగా ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో బుధవారం పిటిషన్? దాఖలు చేసింది. ఇప్పటికే తెలంగాణ వేసిన పిటిషన్?ను ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. కానీ ఏపీ మాత్రం మళ్లీ అత్యున్నత న్యాయస్థానికెక్కింది. దీంతో ఏపీ- తెలంగాణ జలవివాదం సుప్రీంకోర్టుకు చేరింది.తెలంగాణ ప్రభుత్వ తీరును తప్పుపడుతూ ఏపీ పిటిషన్ వేసింది. కృష్ణా నదీజలాలు, నీటి ప్రాజెక్టుల పట్ల తెలంగాణ అనుసరిస్తున్న వైఖరి చట్ట విరుద్ధమని, ఏపీ ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని ఏపీ ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. కృష్ణా బోర్డును నోటిఫై చేసేలా ఆదేశివ్వాలని కోర్టును కోరింది. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల రిజర్వాయర్ల పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా నియంత్రణ ఉండాలని పిటిషన్?లో పేర్కొంది.ఈ వివాదాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ సుప్రీం కోర్టుకు కాకుండా ఎన్జీటీని ఆశ్రయించింది. ఇప్పటికే దీనిపై గవినోళ్ల శ్రీనివాస్?అనే సామాజిక కార్యకర్త ఎన్జీటీలో పిటిషన్? వేశారు. కొంతకాలం ఈ పిటిషన్?ను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ దీనిపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఏపీపై ధిక్కరణ పిటిషన్?ను దాఖలు చేసింది. అందులో ఏపీపై మాత్రమే ఆరోపణలు చేసింది. కానీ ఏపీ సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్?లో కేంద్రాన్ని కూడా చేరింది.ఒక రాష్ట్రంలో ఉపసంహరించుకోవడం? ఆ వెంటనే అదే సాకును చూపిస్తూ ఇంకో రాష్ట్రం మళ్లీ పిటిషన్? దాఖలు చేయడంపై రాజకీయ వర్గాల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఖచ్చితంగా వ్యూహాత్మకమైన రాజకీయమేనంటూ చెప్పుతున్నారు. సుప్రీం కోర్టులో పిటిషన్?తో తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదం ఇప్పట్లో సద్దుమణగడం కష్టమేనని, దీంతో సెంటిమెంట్?ను రగిలించుకుని రెండు రాష్ట్రాల్లో రాజకీయంగా లబ్ధి పొందుతారని ఆరోపణలు చేస్తున్నారు. సుప్రీం కోర్టులో తెలంగాణ రాష్ట్ర వైఖరికి వ్యతిరేకంగా ఏపీ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.జల వివాదాలపై ఇరు ప్రభుత్వాలు ఒక ఒప్పందం ప్రకారం? ముందస్తు వ్యూహం ప్రకారం అడుగులేస్తున్నాయనే విమర్శలు వస్తున్నాయి. అంతేకాకుండా సుప్రీం కోర్టులో పిటిషన్?ను ఉపసంహరించుకునే సమయంలో తెలంగాణ స్పష్టమైన వైఖరి చెప్పింది. జల వివాదాలు పరిష్కరించకుంటే కోర్టులో మళ్లీ పిటిషన్? వేస్తామని ముందుగానే చెప్పింది. కానీ ఇప్పుడు దానిపై తెలంగాణ ముందుకెళ్లడం లేదు.తాజా పరిస్థితుల్లో కేంద్రం జోక్యం చేసుకుని ఎలాంటి చొరవ తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. గతంలో కోర్టు విచారణ రాకముందే కేంద్రం పలు సూచనలు చేయడంతో పిటిషన్?ను తెలంగాణ ఉపసంహరించుకుంది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చొని చర్చించుకుంటే సమస్య పరిష్కారమౌతోందని ప్రతిపక్షాలు సూచిస్తున్న నంగతి తెలిసిందే. కానీ ఇరు రాష్ట్రాల నేతలు విమర్శలు గుప్పించుకుంటున్నారు. జలాల వివాదం విషయంలో కేంద్రం వైఖరిని కోర్టు ప్రశ్నించే అవకాశాలు కూడా ఉన్నాయి.కానీ కేంద్రం ఇప్పటికే జల వివాదాలపై జోక్యం చేసుకునేందుకు ఒక అడుగు ముందు? నాలుగు అడుగులు వెనక్కి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రాయలసీమ పనుల పరిశీలనకు వెళ్లాలని కేఆర్?ఎంబీ ఆధ్వర్యంలోని నిపుణుల కమిటీకి సూచించినా? మళ్లీ దానిపై ఎలాంటి ఆదేశాలివ్వడం లేదు. నిపుణుల కమిటీ కూడా కేంద్రానికి లేఖ రాసింది. కేంద్ర బృందం రక్షణ ఉంటే ఎప్పుడైనా వెళ్తామంటూ చెప్పింది. కానీ కేంద్రం దీనిపై తిరుగు సమాధానం పంపించలేదు. దీంతో కేంద్ర వైఖరిపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.వాస్తవానికి రెండు నెలలకుపైగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం కొనసాగుతున్నా.. కేంద్ర ప్రభుత్వ మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తూ వస్తోంది. రెండు రాష్ట్రాలు కేంద్రానికి వరుసగా లేఖలు రాసినా ఢిల్లీ నుంచి స్పందన లేదు. ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడంతో కేంద్రం కూడా స్పందించాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఒకవేళ ఏపీ పిటిషన్? ఆధారంగా సుప్రీంకోర్టు తెలంగాణతో పాటు కేంద్రానికి కూడా నోటీసులు జారీ చేస్తే.. కేంద్రం తప్పనిసరిగా తన వైఖరి ఏంటో చెప్పాల్సి ఉంటుంది.

# తోటను వెంటాడుతున్న కేసు

కాకినాడ, జూలై 16, (న్యూస్ పల్స్)మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను పాతికేళ్ల క్రితం కేసు ఇంకా వెంటాడుతూనే ఉంది. దాంతో ఆయన ఎమ్మెల్సీ గా ఎన్నికయ్యానన్న సంతోషం పూర్తిగా లేకుండా పోయింది. తోట తోట త్రిమూర్తులుపై అటు విపక్షం లోను ఇటు స్వపక్షంలోను రాజకీయ ప్రత్యర్థులు గట్టిగానే ఉన్నారు దాంతో ఆయనపై ముప్పేట దాడిగా విమర్శల వర్షం తూర్పుగోదావరి జిల్లాలో కురుస్తుంది. ఎమ్మెల్సీగా తోట ను ఎంపిక చేసిన వెంటనే ఆయనను ప్రమాణ స్వీకారం చేయకుండా అడ్డుపడేందుకు పాత కేసులను ప్రత్యర్థులు గవర్నర్ దృష్టి లో పెట్టారు. ఇందులో ముఖ్యమైంది దళితుల శిరోముండనం కేసు. వ్యవహారం సంక్లిష్టంగా మారడంతో స్వయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రంగంలోకి దిగి గవర్నర్ తో భేటీ అయ్యి క్లారిటీ ఇచ్చేశారు. దాంతో తోట తోట త్రిమూర్తులు ఎమ్మెల్సీ గా పదవీస్వీకారం చేసేసారు.తూర్పుగోదావరి జిల్లాలో మూడు ప్రధాన సామాజిక వర్గాలు అత్యధికంగా ఉంటారు. ఇందులో కాపు, బిసి, ఎస్సి సామాజిక వర్గాల హవా నడుస్తుంది. కాపు సామాజికవర్గంలో గట్టి పట్టు ఉన్న నేతగా ఉన్న తోట త్రిమూర్తులు మూడు దశాబ్దాలుగా జిల్లాలో తనదైన రాజకీయాలే సాగిస్తున్నారు. ఆయన వైసిపి లో చేరిన తరువాత జగన్ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి కమ్మ సామాజికవర్గం స్థానంగా ముద్రపడిన మండపేట లో మునిసిపాలిటీ లో అత్యధిక స్థానాలు గెలిచి ఫ్యాన్ పార్టీ జయకేతనం ఎగురవేశారు. ఈ నేపథ్యంలోనే జగన్ తోట తోట త్రిమూర్తులుకు పదవిని సైతం కట్టబెట్టారు. మండపేట తో పాటు అమలాపురం పార్లమెంట్ స్థానం పార్టీ బాధ్యతలను ప్రస్తుతం తోట త్రిమూర్తులు పర్యవేక్షిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తోటకు ఇచ్చిన ఎమ్మెల్సీ తో పార్టీకి జిల్లాలో జోరు మరింత పెరుగుతుందన్నది వైసిపి అధినేత అంచనాగా ఉందని భావిస్తున్నారు. అయితే ఆయన బాధ్యతలు ఇలా చేపట్టారో లేదో వైసిపి కి ఆయువు పట్టుగా ఉండే దళిత సామాజికవర్గాన్ని ఇదే అదనుగా చీల్చాలన్న ఎత్తుగడలతో రాజకీయాలు జోరందుకున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో దళితులు నిత్యం ధర్నాలు, ర్యాలీలతో తోట తోట త్రిమూర్తులుకు వ్యతిరేకంగా ఎక్కడో అక్కడ ఆందోళన సాగిస్తూ తోటకు పాత కేసు తలనొప్పి కొనసాగేలా చేస్తున్నారు.తోట త్రిమూర్తులు తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు కూడా దళితుల శిరోముండనం కేసు పై ఇంత రాద్ధాంతం జరిగింది లేదు. అప్పుడు ఆయన పవిత్రుడు అన్నట్లు వ్యహరించడాన్ని వైసిపి ఎత్తిచూపుతుంది. శిరోముండనం కేసు పాతికేళ్ళు అవుతున్నా ఇంకా ముందుకు సాగలేదు. నాడు ఈ కేసు పై ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు ఒకప్పుడు తోట తోట త్రిమూర్తులు బద్ద రాజకీయవిరోధి పిల్లి సుభాష్ చంద్రబోస్ మాత్రమే పోరాటం చేసేవారు. తోట తోట త్రిమూర్తులు వైసిపి లో చేరినా ఈ కేసు విషయంలో రాజీ పడబోనని బోస్ గతంలోనే ప్రకటించినా ప్రస్తుత పరిణామాల రీత్యా సైలెంట్ గా వ్యవహారం గమనిస్తున్నారు. అయితే దళిత సంఘాలు మాత్రం తోట ఎమ్మెల్సీ వ్యహారాన్ని ఎక్కడో అక్కడ రచ్చ చేస్తూనే వస్తున్నాయి. రాజకీయాన్ని రాజకీయంతో తిప్పికొట్టాలన్న వ్యూహంతో తోట త్రిమూర్తులు తాజాగా వైసిపి దళితులతో సన్మాన కార్యక్రమం భారీ ఎత్తున ఏర్పాటు చేయించుకున్నారు. దీన్ని అడ్డుకునేందుకు అనుకున్నట్లే ఆయన వ్యతిరేక దళిత వర్గాలు అక్కడికి చేరుకొని ధర్నా చేపట్టాయి. దాంతో మండపేట లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినప్పటికీ మొత్తానికి తోట తోట త్రిమూర్తులు సన్మానం సజావుగానే నడిచింది. పదవిలోకి వచ్చి పదిరోజులు పట్టుమని కాకుండా ఎక్కిన రోజునుంచి వివాదాలు తోటను చుట్టుముట్టడమే కాదు వైసిపి ని డిఫెన్స్ లో పడేశాయి. అయితే వీటన్నిటికీ సీనియర్ రాజకీయ వేత్త తోట త్రిమూర్తులు ఎలా చెక్ పెడతారో చూడాలి. నిర్ణయం తీసుకున్నాకా వెనక్కు తగ్గే అలవాటు లేని జగన్ ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరం.

# కర్నూలుకు నీటి గండం



కర్నూలు, జూలై 16, (న్యూస్ పల్స్) కర్నూలు నగరానికి నీటి ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే పలు కాలనీల్లో బిందెడు నీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల జలాశయాలు అడుగంటిపోవడం, తుంగభద్ర నదికి ఇప్పటికీ వరద రాకపోవడం, ప్రత్యామ్నాయ వనరులు అందుబాటులో లేకపోవడంతో రానురాను పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్నాయి. ఏప్రిల్‌లో పందికోన రిజర్వాయర్ నుంచి గాజులదిన్నె ప్రాజెక్టు (జీడీపీ)కు తరలించిన నీటినే ఇప్పటికీ నగరవాసులకు సరఫరా చేస్తున్నారు. ఇవి కూడా త్వరలోనే ఖాళీ అయ్యే అవకాశముంది. ప్రత్యామ్నాయ మార్గాలు కన్పించకపోవడంతో చెన్నై కష్టాలను తలచుకుంటూ కందనవోలు ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారు. దాహార్తి తీర్చడానికి సుంకేసుల ప్రధాన వనరు. తుంగభద్రపై ఉన్న ఈ జలాశయం ఇప్పటికే అడుగంటిపోయింది. శుక్రవారం నాటి లెక్కల ప్రకారం కేవలం 0.143 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇది మహా అయితే ఆరేడు రోజులకు సరిపోతుంది. ఆలోపు తుంగభద్ర నదికి వరద వస్తే కష్టాల నుంచి గట్టెక్కవచ్చు. కానీ ఆ పరిస్థితి కన్పించడం లేదు. ఎగువభాగంలో వర్షాలు లేకపోవడంతో తుంగభద్ర జలాశయానికి సైతం వరదనీటి చేరిక లేక వెలవెలబోతోంది. ఇక రెండో ప్రధాన నీటి వనరు గాజులదిన్నె ప్రాజెక్టు (జీడీపీ). ప్రస్తుతం దీని నుంచే నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కూడా అడుగంటింది. ప్రస్తుతం 0.117 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. ఈ నీరు ఐదు రోజులకు మించి చాలదని అధికారులు చెబుతున్నారు. కర్నూలు, కోడుమూరు, పాణ్యం.. ఈ మూడు నియోజక వర్గాలకు చెందిన ప్రజలు నగర పాలక సంస్థ పరిధిలో నివసిస్తున్నారు. పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు, కోడుమూరు నియోజకవర్గంలోని మామిదాల పాడు, మునగాలపాడు, స్టాంటన్ పురం కాలనీలకు రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేస్తున్నారు. శివారు కాలనీలలో పైపులైన్ ఇబ్బందుల దృష్ట్యా మూడు రోజులకు ఒకసారి ఇస్తున్నారు. కర్నూలు నియోజకవర్గ పరిధిలో మాత్రం నిన్నటి వరకు ప్రతి రోజూ నీటిని సరఫరా చేసేవారు. అయితే.. ప్రస్తుతం నీటి నిల్వలు అడుగంటిపోవడంతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలు కనిపించకపోవడంతో నగర పాలక పరిధిలోని అన్ని కాలనీలకు రోజు విడిచి రోజు సరఫరా చేస్తున్నట్లు ఎస్ఈ వేణుగోపాల్ వెల్లడించారు. వర్షాలు రాకపోతే పరిస్థితి మరింత ఇబ్బంది కరంగా మారే అవకాశముందని, కాబట్టి పొదుపు చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ట్యాంకర్ల ద్వారా నీరు వృథా కాకుండా చూస్తున్నామని, పబ్లిక్ కుళాయిలకు బిరడాలు బిగించామని వివరించారు.కర్నూలు నగరవాసులకు వేసవి కాలంలో నీటి కష్టాలు రాకూడదని సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించారు. దీని సామర్థ్యం 4,410 మిలియన్ లీటర్లు. పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేస్తే నగరానికి 45 రోజుల పాటు సరఫరా చేయొచ్చు. అయితే 2001వ సంవత్సరంలో నిర్మించిన ఈ ట్యాంకులో ఏనాడూ పూర్తిస్థాయిలో నిల్వ చేసిన దాఖలాలు లేవు. ప్రస్తుతం ఇందులో ఉన్న నీరు ఆరు రోజులకు మాత్రమే సరిపోతుంది. మొత్తంగా సుంకేసుల, జీడీపీ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోని నీరు 20 రోజులకు మించి రాదు. ఆ తర్వాత పరిస్థితి ఏంటన్న ఆందోళన నగరవాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

# అర్థం కాని జగన్ వ్యూహం

విజయవాడ, జూలై 16, (న్యూస్ పల్స్)బీజేపీ ఒక రాజకీయ పార్టీ. అద్భుతమైన వ్యూహాలు కలిగిన పార్టీ. లేకపోతే రెండే రెండు సీట్లు కలిగిన చోటు నుంచి ఈ రోజున రెండు సార్లు ఫుల్ మెజారిటీతో కేంద్రంలో గద్దె మీద ఎలా కూర్చోగలదు. దేశంలో రాజకీయం మొత్తం ఔపోసన పట్టేసిన పార్టీ కూడా అది. ఇక ఏపీలో రాజకీయం మీద ఆ పార్టీకి అవగాహన తక్కువగా అనుకుంటే అవతలవారిదే పొరపాటు. ఏపీలో బీజేపీ సొంతంగా ఎదుగూ బొదుగూ లేని స్థితిలో ఉంది. మరో వైపు అధికార వైసీపీ, విపక్ష టీడీపీ కూడా స్నేహం కోసం చేతులు చాస్తున్నాయి.జగన్ ఢిల్లీ వెళ్ళి వస్తున్నారు, పెద్దలను కలసి వినతులు చేస్తున్నారు. ఇలా తొలి రెండేళ్లలో పది సార్లు పూర్తి అయింది. మరో మూడేళ్లలో మరిన్ని ఢిల్లీ టూర్లు కూడా ఉన్నాయి. అయితే దీని వల్ల ఏమి ఒరిగింది అంటే పెదవి విరుపే జవాబు అవుతుంది. తాజాగా కేంద్ర పెద్దలను కలసి కనీసం అప్పు చేసుకునే వెసులుబాటు అయినా ఇవ్వండి మహాప్రభో అని వేడుకున్నా కూడా ససేమిరా కుదరదు అంటూ కోత విధించారు. ఏపీ రుణపతిమితిలో భారీ కటింగ్ విధించి జగన్ కి గట్టి షాక్ ఇచ్చేశారు. 43 వేల కోట్ల దాకా రుణ పరిమితిని పెంచమంటే 27 వేల కోట్లకు లెక్కను దించేశారు.ఏపీ ఖజానా సంగతి అందరికీ తెలుసు. అక్కడ ఏమీ లెదు అని ఢిల్లీ పెద్దలకూ తెలుసు. మరి జగన్ ఈ రెండేళ్ళలో ఏం చేశారు అంటే అప్పులే చేసారు. నాడు టీడీపీ అదే చేసింది. ఇలా రెండు ప్రభుత్వాలు కలసి ఏడేళ్ళ కాలంలో ఏకంగా అప్పులను నాలుగు లక్షల కోట్లకు పెంచేశారు. మరో మూడేళ్ళు జగన్ అప్పులు చేస్తే కచ్చితంగా ఆరు లక్షల కోట్లకు చేరిపోతుంది. ఇప్పటికే ఏపీ దివాళా తీసిందని ఆర్ధిక నిపుణులు అంటున్నారు. మొత్తానికి కేంద్రం రుణ పరిమితిలకు కోత వేయడానికి ఇదొక ప్రధాన కారణం అంటున్నారు.జగన్ సర్కార్ కి చెప్పుకోవడానికి సంక్షేమమే ఉంది. ఈ మధ్యనే ప్రభుత్వ సొమ్ముతో పంచుడేంది అంటూ సోము వీర్రాజు గర్జించారు. కేంద్రానిదీ అదే ఒపీనియన్. జగన్ అలా రాజకీయంగా ఎదిగిపోతూంటే తమకు ఇబ్బంది. అందుకే ఎక్కడ మీట నొక్కాలో అక్కడే నొక్కేశారు. కేంద్రం నిధులు ఇవ్వదు. అప్పులు అయినా చేసుకోనివ్వదు. మరి సర్కార్ బండిని నడిపేది ఎలా. ఇలా జగన్ చక్రబంధంలో ఉంటేనే కదా రాజకీయంగా బ్యాడ్ అయ్యేది. జనాలకు ఈ విషయాలు తెలియవు పథకాలలో కోత వేసినా అవి ఆగినా నెగిటివిటీ వచ్చేస్తుంది. అందుకే బీజేపీ ఇలా షాక్ ఇచ్చేసింది అంటున్నారు. మొత్తానికి కేంద్రంతో గుడ్ రిలేషన్స్ జగన్ వైపు నుంచి ఉన్నాయి. కానీ అక్కడ ఉన్నది మోడీ, అమిత్ షా. అందుకే వారికి జగన్ దగ్గరా కాదు, దూరమూ కాదు. మరి ఏమిటి అంటే జవాబు ఉండదంతే.

# తక్కువ నీటి తో అధిక దిగుబడులు సాధించేందుకు డ్రిప్ సాకర్యం ఎంతో ఉపయోగం

అనంతపురం జూలై 16, (న్యూస్ పల్స్) వర్షాభావం ఉన్న అనంతపురం జిల్లాలో కరువు ఎదుర్కొనేందుకు వ్యవసాయంలో తక్కువ నీటి లభ్యత తో అధిక దిగుబడులు సాధించేందుకు డ్రిప్ వ్యవస్థ ఎంతో ఉపయోగమని వక్తలు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో డ్రిప్ పరికరాల తయారీ కర్మాగారాన్ని ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు షేక్షావలి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మెన్ భర్త బిక్కి హరి, బంజారా జిల్లా నాయకుడు మహేష్ , మాజీ మున్సిపల్ చైర్మన్ వై పి రమేష్ , మాజీ వైస్ ఎంపీపీ గోళ్ల వెంకటేశులు, అగ్నిమాపక దళ అధికారి నజీర్ అహ్మద్, విద్యుత్ శాఖ అధికారి చాంద్ భాషా, సీనియర్ జర్నలిస్ట్ వార్త ప్రసాద్ తదితరులు ప్రసంగిస్తూ అనంతపురం జిల్లా పేరు చెప్పగానే అందరికీ కరువు గుర్తుకు వస్తుందని, వ్యవసాయంలో తక్కువ నీటితో, తక్కువ వ్యయంతో ఎక్కువ దిగుబడులు సాధించేందుకు డ్రిప్ సిస్టం ఎంతో ఉపయోగమని అన్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతమైన కళ్యాణదుర్గంలో డ్రిప్ పరికరాల తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేసి రైతులకు బాసటగా నిలవడం అభినందనీయమనిపేర్కొన్నారు .నియోజకవర్గ వ్యాప్తంగా రైతులందరికీ తక్కువ ధరతోనే డ్రిప్ పరికరాలు అందించేందుకు పారిశ్రామికవేత్తలు శర్మస్ వలి బృందం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అధికారంలో ఉంటే మారిపోతారా

విజయవాడ, జూలై 16, (న్యూస్ పల్స్)ష్ట్రంలో రాజకీయాలు మారాయి. అధికారం చేతిలో ఉంటే.. ఒకలా.. లేకపోతే.. మరోలా వ్యవహరించడం ఇప్పుడు కామన్‌గా మారిపోయింది. విషయం ఏదైనా సరే.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. ఒకలా? అధికారంలోకి ఉంటే మరోలా వైసీపీ అధినేత జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు వ్యవహరిస్తున్నారని అంటున్నారు పరిశీలకులు. గతంలో పోలవరం అంచనాలను పెంచాలని చంద్రబాబు ప్రతిపాదించారు. అయితే అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా జగన్ దీనిని వ్యతిరేకించి.. కేంద్రానికి లేఖలు సమర్పించారు. కేవలం మామూళ్ల కోసం.. కమిషన్ల కోసమే ఇలా అంచనాలు పెంచారంటూ.. చంద్రబాబు సర్కారుపై నిప్పులు చెరిగారు.ఇక, ఇదే విషయంలో అధికారంలోకి రాగానే జగన్ అంచనాలు పెంచాలంటూ.. ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అదే సమయంలో చంద్రబాబు.. గతంలో జగన్ పాటనే పాడుతున్నారు. మామూళ్ల కోసమే అంచనాల పెంపుకోరుతున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఒక్క విషయంలోనే కాదు.. అనేక విషయాల్లో ఇరువురు నేతలు అప్పుడు ఒకలా.. ఇప్పుడు మరోలా వ్యవహరిస్తున్నారు. తాజాగా విద్యార్థుల పరీక్షల విషయంలోనూ ఇరువురూ అదే పంథాను ఎంచుకున్నారు. గతంలో చంద్రబాబు హయాంలో పిల్లలపై ఒత్తిడి పెంచారనే వ్యాఖ్యలు వినిపించాయి.కార్పొరేట్ విద్యను భారీగా ప్రోత్సహించారు. దీంతో అప్పట్లో విద్యార్థులు కారణాలు ఏవైనా ఈ ఒత్తిళ్లు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ విషయంపై గతంలో ప్రతిపక్షంలో ఉన్న జగన్.. తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు వైఖరి వల్లే.. విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటున్నారని.. దీనికి ఆయనే బాధ్యత వహించాలని అన్నారు. పైగా బాబు కేబినెట్లో మంత్రిగా ఉన్న నారాయణ విద్యా వ్యాపారాన్ని బాబు ఎంకరేజ్ చేస్తున్నారంటూ నాడు వైసీపీ నేతలు అంతా గగ్గోలు పెట్టారు. కట్ చేస్తే.. ఇప్పుడు జగన్ అధికారంలో ఉన్నారు. అయితే.. గతంలో చంద్రబాబు మాదిరిగా కాకపోయినా.. కరోనా సమయంలోనూ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించే తీరుతామని.. ఆయన ప్రకటించి.. రాజకీయంగా విమర్శల పాలయ్యారు.కరోనా ముప్పు ఉందని తెలిసి కూడా ఇంటర్ పరీక్షలకు షెడ్యూల్ ఇచ్చి వివాదం కావడం.. సుప్రీంకోర్టు జోక్యంతో నిలుపుదల చేయడం వంటివి తెలిసిందే. అయితే ఇక్కడ ఇదే విషయంలో టీడీపీ మళ్లీ జగన్ పాత్రనే పోషించింది. కరోనాతో విద్యార్థులు మృతి చెందితే.. ఏం చేస్తారని.. ప్రశ్నించారు టీడీపీ యువ నాయకుడు లోకేష్. అంతేకాదు.. ఏ ఒక్కరు చనిపోయినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇక కీలకమైన ప్రత్యేక హోదా విషయంలో బాబు యూటర్న్ తీసుకున్నారంటూ..ఆయన కేంద్రంపై ఒత్తిడి చేయడం లేదంటూ తీవ్ర విమర్శలు చేసింది వైసీపీ.. ఇప్పుడు జగన్ ప్రభుత్వం అధికారంలో ఉంటే అసలు ప్రత్యేక హోదా గురించే మాట్లాడడం లేదు. ఇలా.. అధికారంలో ఉంటే.. ఒకలాగా.. అధికారంలో లేకపోతే.. మరోలా వ్యవహరించడం అనేది ఇక్కడ రాజకీయ నాయకులకు చాలా కామన్ అయిపోయింది.

## యాంటీ మోడీ స్టాండ్ తప్పదా

విశాఖపట్టణం, జూలై 16, (న్యూస్ పల్స్)వైఎస్ జగన్ మోడీ ఏదన్నా అన్నా ఓయస్ అంటారని విపక్షాలు దెప్పుతూంటాయి. జగన్ ఏపీలోనే గట్టిగా మాట్లాడుతారని, ఢిల్లీ వెళ్తే వంగి నమస్కారాలు పెడతారని తరచూ చంద్రబాబు విమర్శలు చేస్తున్న సంగతి విదితమే. అయితే వీరంతా ఆశ్చర్యపోయే సన్నివేశాలు ఈసారి పార్లమెంట్ రైనీ సెషన్ సందర్భంగా నమోదు అవుతాయని అంటున్నారు. ఒక విధంగా చెప్పాలంటే గెలిచిన తరువాత వైసీపీ ఎంపీలకు అతి పెద్ద పని ఢిల్లీలో పడబోతోంది అంటున్నారు. స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్ళి నానా యాగీ చేసేందుకు వారంతా ప్రిపేర్ కావాల్సిందేంట.మోడీ మీద జగన్ కి కోపాలు అలా పెరిగి ఎవరెస్ట్ శిఖరాన్ని తాకుతున్నాయి. ఎందుకిలా జగన్ అయ్యారు అంటే దానికి మోడీ నిర్లక్ష్య వైఖరే కారణమట. ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరం చేయవద్దు అంటూ రెండుసార్లు లేఖలు రాస్తే ఇప్పటిదాకా స్పందన లేదు. ఇక తెలంగాణా ఏపీకి రావాల్సిన నీటిని అడ్డగోలుగా దోచుకుంటోందని లేఖలు రాసినా కూడా బీజేపీ పాలకులు కిమ్మనలేదు. మరో వైపు రెబెల్ ఎంపీ రఘురామరాజు మీద ఏడాది క్రితమే ఫిర్యాదు చేసినా ఈ రోజుకు కూడా ఏ రకమైన చర్యలు లేవు. కరోనా వేళ ఏపీకి ఏ మాత్రం ఆర్థిక సాయం లేదు. పైగా రుణ పరిమితులు పెట్టి కాళ్ళను కట్టేస్తున్నారు. దాంతో జగన్ గట్టిగా పార్లమెంట్ లో తగులుకోమని ఎంపీలకు చెబుతున్నారుట.సడెన్ గా విశాఖ ఉక్కు కర్మాగారం విషయంలో వైసీపీ స్టాండ్ తీసుకుంది. ఇప్పటిదాకా అనేక కారణాలు మోడీ సర్కార్ మీద అసంతృప్తిని రాజేశాయి. అయితే వాటిలో కొన్ని వ్యక్తిగతం. మరికొన్ని పాలనాపరమైనవి. అందువల్ల అందరికీ కనెక్ట్ అయ్యేలా విశాఖ స్టీల్ ప్లాంట్ ఇష్యూని టేకప్ చేసి దూసుకుపోతే కచ్చితంగా ఏపీ జనాల నుంచి మద్దతు ఉంటుంది. అదే టైమ్ లో బీజేపీ కూడా బదనాం అవుతుంది అన్నదే వైసీపీ లెక్కట. అందుకే వచ్చే నెలలో ఢిల్లీలో జరిగే ఆందోళనలో వైసీపీ ఉక్కు కార్మికులతో ప్రత్యక్షంగా పాలు పంచుకుంటుందని విజయసాయిరెడ్డి గట్టిగానే చెప్పేశారు.వైసీపీకి బీజేపీ అవసరాలు ఉన్నాయనే ఇంతదాకా అంతా అంటున్నారు. అయితే బీజేపీకి వైసీపీ అవసరం కూడా ఉందని తెలియచేయడానికే ఇలా జగన్ చేయడానికి సిద్ధపడుతున్నారని అంటున్నారు. రాజ్యసభలో వైసీపీ మద్దతు ఇక మీదట మరింత కీలకం అవుతుంది. అలాగే వచ్చే ఏడాది రాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ ఓట్లు చాలా ముఖ్యం. బీజేపీ క్యాండిడేట్ నెగ్గాలి కంటే జగన్ దగ్గరకే రావాలి. ఈ రకమైన లెక్కలు చాలానే ఉన్నాయి కాబట్టే వ్యూహాత్మకంగా పట్టు బిగించాలని జగన్ నిర్ణయించుకున్నారు అంటున్నారు. మరి అక్కడ ఉన్నది మోడీ షా. జగన్ గుస్సాను వారు సీరియస్ గా తీసుకుంటారా. లేక లైట్ గా పక్కన పెడతారా చూడాలి.

## ప్రవీణ్ ప్రకాష్... నెక్ట్స్ ఎవరు...

విజయవాడ, జూలై 16, (న్యూస్ పల్స్)ఏదైనా అనుభవమయితే కాని తెలిసి రాదట. రెండున్నరేళ్ల పాలనలో జగన్ డక్కీమొక్కీలను తిన్నారు. ఎవరు తనవాళ్లో, ఎవరు కాదో ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నట్లుంది. బెజవాడ నుంచి విశాఖకు వెళ్లే ముందుగానే లగేజీ భారాన్ని జగన్ వదిలించుకోవాలని భావిస్తున్నట్లుంది. ఒక్కొక్కరిని తప్పిస్తున్నారు. తనకు అతి దగ్గరగా ఉంటూ మంచి చేయడం బదులు చెడు చేసే వారిని దూరం పెట్టాలని నిర్ణయించుకున్నట్లుంది. ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ బదిలీయే ఇందుకు ఉదాహరణ.ప్రవీణ్ ప్రకాష్ జీఏడీ ముఖ్య కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. సీఎంవోలో పొలిటికల్ కార్యదర్శిగా కూడా ఉన్నారు. ఆయన బాధ్యత పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకోవాలి. ముఖ్యమంత్రి వద్దకు ముఖ్యమైన అపాయింట్ మెంట్లను ఖరారు చేయాలి. కానీ జగన్ కంటే ముందు ప్రవీణ్ ప్రకాష్ ను ఒప్పించడమే కష్టంగా ఉందన్నది వైసీపీ నేతల అభిప్రాయం. ఆయన పెత్తనం మితి మీరిపోయిందట. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను జగన్ ను కలవనివ్వకుండా ప్రవీణ్ ప్రకాష్ అడ్డుకుంటున్నారని ఎప్పటి నుంచో పార్టీలో విన్పిస్తున్న మాట.దీంతో కొందరు మంత్రులతో పాటు ఎంపీలు సయితం ముఖ్యమంత్రి జగన్ దృష్టికి ఈ వ్యవహారం తీసుకెళ్లినట్లు సమాచారం.

# సాగు... సాగేదెలా

విజయవాడ, జూలై 16, (న్యూస్ పల్స్)ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్న వేళ కృష్ణా నదిపై ఉన్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల్లోకి వచ్చిన నీరు వచ్చినట్లే దిగువకు పోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలకు కృష్ణా నదితోనే సాగు, తాగునీరు అందుతోంది. రాయలసీమ, కోస్తా జిల్లాల్లోని కృష్ణా డెల్టాల కింద 50 లక్షల ఎకరాలకుపైగా కృష్ణా నీటిపై ఆధారపడిన ఆయకట్టు ఉంది. ప్రకాశం బ్యారేజి కింద కృష్ణా డెల్టాలో పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో దాదాపు 13.5 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. అలాగే నాగార్జున సాగర్ కింద గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో దాదాపు 14.5 లక్షల ఎకరాలుంటే శ్రీశైలం కింద రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో దాదాపు 20 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. కనీస నీటి మట్టాల దాకా నిల్వచేయకుండా వచ్చిన నీటిని వచ్చినట్లే తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి పేరుతో వృథాగా దిగువకు వదిలేస్తున్న తీరుపట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో డెడ్‌స్టోరేజికి పడిపోయిన ప్రాజెక్టుల్లోని నీటి మట్టాలు జూన్, జులైలో కురిసే వర్షాలకు, ఎగువప్రాంతం నుంచి వచ్చే వరదలకు క్రమేణా నీటి మట్టం పెరిగితే పంటకాల్వలకు నీరు ఇవ్వడం పరిపాటి. అయితే ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జునసాగర్, పులిచింతల రిజర్వాయర్‌లలోకి వచ్చిన నీటిని వచ్చినట్లే విద్యుత్ ఉత్పత్తితో దిగువకు వదిలేస్తోంది. జూన్ నుంచే శ్రీశైలం రిజర్వాయర్‌లోకి వరద ప్రవాహం ఇప్పటిదాకా దాదాపు 24 టిఎంసిలకు పైగా రాగా, దాదాపు 20 టిఎంసిల నీటిని దిగువకు వదిలేశారు. ప్రస్తుతం శ్రీశైలం డ్యామ్‌లోకి వస్తున్న వరద ప్రవాహం పూర్తిగా తగ్గిపోయినా తెలంగాణ శ్రీశైలం ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రం నుంచి సగటున 11 వేల క్యూసెక్కులను దిగువకు వదులుతోంది.నాగార్జునసాగర్ డ్యామ్‌ను కూడా తెలంగాణ ఖాళీ చేస్తోంది. పులిచింతలనుంచి కూడా సగటున ఏడువేల క్యూసెక్కులను విద్యుత్ ఉత్పత్తితో దిగువకు వదులుతున్నారు. పులిచింతల నుంచి వచ్చేనీటికి నిల్వచేసుకునే అవకాశం ప్రకాశం బ్యారేజిలో లేకపోవడంతో ప్రకాశం బ్యారేజి నుంచి సముద్రంలోకి వృథాగా వదిలే పరిస్థితి నెలకొంది. ప్రాజెక్టుల్లో చేపట్టిన విద్యుత్



ఉత్పత్తిని కృష్ణానదీ యజమాన్య బోర్డు నిలిపివేయాలని చెప్పినా, ఆంధ్రప్రదేశ్ రైతాంగం ఆందోళన చెందుతున్నా... తెలంగాణ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా యథేచ్ఛగా నీటిని విద్యుత్ ఉత్పత్తికి వాడుతున్న తీరు రాష్ట్ర రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. మరో వైపు శ్రీశైలం జల వివాదంపై తెలంగాణ చేస్తున్న ఆరోపణలను అడ్డుకునేందుకు రాష్ట్ర యంత్రాంగం పావులు కదుపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు నీటిపారుదల రంగానికి సంబంధించినదే కాదని, కేవలం జల విద్యుత్ ప్రాజెక్టు మాత్రమేనని తెలంగాణ ముఖ్యమంత్రి నేరుగా ప్రకటించడం సరికాదని రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు అంటున్నారు. అందుకు తగ్గ పత్రాలను సిద్ధం చేసే పనిలో వారు నిమగ్నమై ఉన్నారు. కృష్ణా నది యాజమాన్య బోర్డులో వాదించేందుకు కూడా అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు.శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం 1960లో మొదలు కాగా 1980లో జాతికి అంకితం చేశారు. తొలుత జల విద్యుత్ ప్రాజెక్టుగానే నిర్మించినప్పటికీ తరువాత కాలంలో సాగు, తాగు నీటికి కూడా వినియోగించడం ప్రారంభించారు. చాలా సంవత్సరాలపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, తరువాత ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నీటిని సాగుకు సజావుగానే వినియోగించుకున్నారు. అయితే గత కొద్ది రోజులుగా రెండు రాష్ట్రాల మధ్య జల వివాదం ప్రారంభం కావడం, తెలంగాణ రాష్ట్రం యదేచ్ఛగా విద్యుత్ ఉత్పత్తిని చేస్తుండడంతో మరింత ముదిరింది. ఈ ప్రాజెక్టు కేవలం విద్యుత్ కోసమే నిర్మించారని తెలంగాణ ముఖ్యమంత్రి బాహాటంగా ప్రకటించారు. ఎక్కడా సాగునీటికి అన్నది లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇందుకు అనుగుణంగానే కృష్ణా నదీ యాజమాన్య బోర్డులో దీనిని విద్యుత్ ప్రాజెక్టుగానే చూపించడాన్ని వారు అనుకూలంగా మార్చుకుంటున్నట్లు కనిపిస్తోంది.అయితే కేంద్ర జలసంఘం రూపొందించిన నివేదికలో మాత్రం దీనిని బహుళార్ధ సాధక ప్రాజెక్టుగానే చూపించడం గమనార్హం. ఇందులోనే శ్రీశైలం కుడి గట్టు కాలువ ద్వారా వరి పంటకు సాగుపైనా ప్రస్తావించారు. పంటలకు ఉపయోగబడేలా తీసుకుంటున్న చర్యలను కూడా ఇదే నివేదికలో పొందుపరచడం గమనార్హం. నేరుగా కేంద్ర జలసంఘం నివేదికలోనే ఈ అంశాలను అధికారికంగా పేర్కొనడాన్ని ఇప్పుడు రాష్ట్ర అధికారులు కృష్ణా ట్రిబ్యునల్, కేంద్రం దృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. తెలంగాణ చేస్తున్న వాదనను తిప్పికొట్టేందు ఈ నివేదికను కూడా నేరుగా సిడబ్ల్యుసికి సమర్పించి వివరంగా చర్చించాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఇదే సమయంలో కృష్ణా జలాల వినియోగానికి సంబంధించి పలు అవార్డుల్లో నీటి పంపకాలు, ఎగువ, దిగువ రాష్ట్రాల్లో ఉన్న పలు ప్రాజెక్టులకు ఆయా అవార్డుల్లో చేసిన కేటాయింపులు కూడా అధికారికంగా జరిగినవేనని, అందువల్ల దీనిని కేవలం విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టుగా మాత్రమే చూడడం సరికాదని రాష్ట్ర అధికారులు అంటున్నారు. ఈ విషయాన్ని కూడా కేంద్రం దృష్టికి, ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని యోచిస్తున్నారు. ఇరదుకు కావాల్సిన పత్రాలను కూడా సిద్ధం చేసుకునేందుకు నీటిపారుదల శాఖ అధికారులు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిసింది.

## బస్సు బోల్తా?14 మందికి గాయాలు

విజయనగరం జూలై 16, (న్యూస్ పల్స్)విజయనగరం జిల్లా డెంకాడ మండలం చింతలవలస బెటాలియన్ సమీపంలో జాతీయ రహదారి పక్కన ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. ఈ ఘటనలో పద్నాలుగు మంది ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి బెటాలియన్ పోలీసులు తరలించారు. విజయనగరం నుంచి విశాఖ కు ప్రైవేటు బస్సులో కూలీలతో వెళ్తుంది. కుక్క అడ్డురావడంతో డ్రైవర్ దాన్ని తప్పించబోయాడు. దాంతో బస్సు అదుపుతప్పి తుప్పలోకి బోల్తా కొట్టింది.

## వర్షం కురిస్తే చాలు

ఆచంటజూలై 16, (న్యూస్ పల్స్) పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం పరిధిలో ఉన్న పెనుగొండ ప్రధాన రహదారి శిధిల వ్యవస్థకు చేరుకుని ప్రయాణికుల పాలిట మృత్యు మార్గంగా మారింది. పెనుగొండ ప్రధాన రహదారి ఓన్ వేగా ఉన్న రహదారిని 2012 -2013 సంవత్సరాల్లో టీడీపీ ప్రభుత్వం సుమారు నాలుగున్నర కోట్లు లతో ఓన్ వే ను టు వే గా వేయడం జరిగింది. వేసిన కొన్ని నెలలో రోడ్డు పూర్తిగా శిధిల వ్యవస్థకు చేరుకుంది. అప్పటి నుండి ఈ రహదారికి ప్యాచి వర్కు చేస్తామని ప్రతి సారి సుమారు 8 లక్షల నుండి 10 లక్షలు పెట్టి తు తు మంత్రంగా రోడ్డుకు మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారు అధికారులు. మార్టేరు నుండి పెనుగొండ వెళ్లాలంటే పది నిమిషాలు సమయం పడుతుంది, ఇపుడు ఆ రోడ్డు సారిగా లేకపోవడం తో 40 నిమిషాలు సమయం పడుతుంది. రోడ్డు బాగా గోతుకులతో ఉండడం తో ఎమర్జెన్సీ 108 వాహనాలో పేషంట్ లను సమయానికి హాస్పిటల్ కి అడ్మిన్ చేయకపోవడం తో అనేక మంది అదే రోడ్డులో మృత్యు వాతకు బలైపోతున్నారు. రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆచంట నియోజకవర్గంలోని ప్రధాన రహదారి బ్రతుకుట మయంగా మారిన పట్టించుకోకపోవడం పైన స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెనుగొండ రోడ్డున మొత్తం కొత్తగా వేయాలి అంటు గ్రామీణ ప్రాంతాల ప్రజలు, ప్రయాణికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వివోఏ ల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

**ఉద్యోగ భద్రత కల్పించాలి**

**వెలుగు కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు..**

విశాఖపట్నం జూలై 16, (న్యూస్ పల్స్)రాష్ట్ర ప్రభుత్వం వెలుగు వివో ఏ లుకి నష్టం కలిగించే సర్కులర్ ను ఇచ్చిందని.ఈ సర్క్యులర్ ప్రకారం మూడు సంవత్సరాలు దాటిన వెలుగు యానిమేటర్స్ విధుల నుండి తొలగించాలని, గ్రేడింగ్ పద్ధతి ద్వారా జీతాలు ఇవ్వాలని, 45 సంవత్సరాలు దాటిన తొలగించాలని సర్క్యులర్ ఇచ్చిందని.ఈ సర్కులర్ వలన గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్న వెలుగు యానిమేటర్స్ కి ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని ,గ్రామ సంఘాల పొదుపు సంఘాల నిర్మించి వాటిని బలోపేతం కృషి చేసిన మహిళలను వెలుగు యానిమేటర్స్ ని తొలగించే సర్క్యులర్ వెంటనే ఉపసంహరించాలని సాంకేతిక కారణాలతో ఇంతవరకు చెల్లించని జీతాలు వెంటనే చెల్లించాలని, యూనిఫామ్ గుర్తింపు కార్డులు ప్రభుత్వ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర పిలుపులో భాగంగా పాడేరు వెలుగు కార్యాలయం వద్ద మొదటి రోజు నిరాహార దీక్ష చేశారు.సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు మాట్లాడుతు జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర లో ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పారు కాని నేడు ఉద్యోగాలు తొలగించే చర్యలు చేపడుతున్నారని. గత 15 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న యానిమేటర్స్ ని తొలగిసస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఈ ప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వాలకి పట్టిన గతి పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆర్ భాను ఎస్ .లీల.కరుణ ,సునీల్ ఎం.కృష్ణ బి ప్రసాద్.సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకరరావు పాల్గున్నారు.

## పీడీ సొమ్ము దుర్వినియోగం పై సమగ్ర విచారణ

**గవర్నర్ కు లేఖ రాసిన బీజేపీ**

రాజమహేంద్రవరంజూలై 16, (న్యూస్ పల్స్) ఆంధ్రప్రదేశ్ లో గత తెలుగుదేశం ప్రభుత్వం 55 వేల కోట్లు.. ఇప్పుడు అధికారంలో ఉన్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రూ.45 వేల కోట్లు పిడి ఖాతాల్లో సొమ్మును దుర్వినియోగం చేసాయని వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని గవర్నర్ కు లేఖ రాసినట్టు బీజేపీ రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు వెల్లడించారు. రాజమహేంద్రవరంలో బీజేపీ రాష్ట్ర సెల్స్ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన స్థానిక రివర్ బే రిసార్ట్ లో శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుతో కలిసి మీడియాతో మాట్లాడారు. పిఎసి చైర్మన్ పయ్యావుల కేశవ్ పిడి ఖాతాల నుంచి ప్రభుత్వం సొమ్ము 45 వేల కోట్లు దుర్వినియోగం చేసినట్టు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని, దానికి తాము మద్దతిస్తున్నామని అయితే గత టీడీపీ ప్రభుత్వం చేసిన తప్పులను కూడా మాజీ ఆర్ధిక మంత్రి యనమల రామకృష్ణుడు అంగీకరించాలని డిమాండ్ చేసారు. ఇప్పుడు ఇంత రాద్ధాంతం జరుగుతున్నా యనమల ఎందుకు నోరు మెదపడం లేదని ఆయనకేమైనా పంటి నొప్పా అని ఎద్దేవా చేసారు. దీనిపై వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తక్షణం స్పందించి ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసారు. ఆంధ్రప్రదేశ్-తెలంగాణా రాష్ట్రాలకు నీటి వ్యవహారంలో న్యాయం జరిగేలా చూసే ఉద్దేశ్యంతో కృష్ణా గోదావరి బోర్డులకు అధికారాలను ఇస్తూ కేంద్ర జలశక్తి శాఖ నోటిఫికేషన్ విడుదల చేయడం శుభపరిణామమన్నారు. దీని వల్ల బోర్డులు ఆమోదం పొందిన తరువాతనే ఏ ప్రాజెక్టు అయినా, విద్యుత్ ఉత్పత్తి అయినా చేయాల్సి ఉంటుందన్నారు. దీని వల్ల నష్టపోతున్న ఎపికి న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవడం వల్ల ప్రధాని నరేంద్ర మోదీ, జలశక్తి మంత్రి గజేంద్ర షెకావత్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎపి విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా రెండు బోర్డుల పరిధిని నిర్ణయించే అధికారం కేంద్రానికే ఉందని, చట్టం ద్వారా రెండు రాష్ట్రాలు సమానంగా ప్రయోజనాలు పొందేలా చేయాలన్నదే కేంద్రం ఉద్దేశ్యమన్నారు. దీని వల్ల రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య నెలకొల్పేలా చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. ఆర్ధికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తే గత టీడీపీ-ఇప్పుడు వైసిపి ప్రభుత్వం అమలు చేయకుండా తాత్సారం చేసాయన్నారు. రాష్ట్రంలో బీజేపీ, యువమోర్చా ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలతో రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్టు ప్రకటించిందన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు, విద్యలో రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయన్నారు. ఎపిలో ఆర్ధిక పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఎప్పటికప్పుడు అప్పులు తెచ్చి పాలన సాగించాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. భవిష్యత్తులో పన్నుల రూపంలో వచ్చే ఆదాయానికి కూడా ప్రభుత్వ ఆస్తులను బ్యాంకులకు గ్యారంటీగా పెట్టి రుణాలు తేవడం సరైన విధానం కాదని వ్యాఖ్యానించారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటించకుండా చేస్తున్న ఈ విధానాన్ని తాము పార్లమెంట్లో ప్రస్తావిస్తామని వెల్లడించారు. తెలంగాణా, ఎపి ప్రభుత్వాలు పదే పదే కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వాల విధానాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు వాస్తవాలు వెల్లడించేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కేంద్రంపై నిందలు మోపి ప్రజల దృష్టిని మరల్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఖచ్చితంగా తిప్పికొడతామని తెలిపారు. సోము వీర్రాజు మాట్లాడుతూ ఎపి నీటి వనరులు ఆంధ్రప్రదేశ్ అనే విషయంపై విభజన ముందు విభజన తరువాత జరుగుతున్న పరిణామాలపై ఈనెల 19న విజయవాడలో జలవనరుల ఇంజనీర్లు, నీటిపారుదల నిపుణులతో సెమినార్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రూ50, 100 కోట్లు ఖర్చుతో పూర్తయ్యే సాగునీటి ప్రాజెక్టులు చాలా ఉన్నాయని వాటిని పూర్తిచేసేలా ప్రభుత్వాన్ని తట్టి లేపేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించి తగు సూచనలు చేసేందుకు సిద్ధమవుతున్నామని వెల్లడించారు. సమావేశంలో ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వేటుకూరి సూర్యనారాయణ రాజు, లోకుల గాంధీ, రేలంగి శ్రీదేవి, రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్షుడు పరిమి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం జలాశయానికి వరద నీరు

శ్రీశైలం జూలై 16, (న్యూస్ పల్స్)శ్రీశైలం జలాశయానికి స్వల్పంగా వరదనీటి ప్రవాహం మొదలైంది. గురువారం వరకు జలాశయంలో నీళ్లు లేక అడుగంటి పోయి డెడ్ లెవల్ స్టోరేజ్ కి చేరువలో ఉంది. అయితే గత వారం రోజులుగా ఎగువ పరీవాహక ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం జలాశయానికి వరదనీరు వచ్చి చేరుతుంది జూరాల నుంచి 21 వేల 341 క్యూసెక్కులు హంద్రి నుంచి 117 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయాని వరదనీరు వస్తుంది. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 806.80 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 32. 4687 టీఎంసీలుగా నమోదైంది. ఇన్ ఫ్లో 21 వేల 458 క్యూసెక్కులు ఉండగా ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ దిగువ నాగార్జునసాగర్ సాగర్ కు అవుట్ ఫ్లో గా 7 వేల 063 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలా విద్యుత్ ఉత్పత్తి కోసం గడిచిన 24 గంటలలో శ్రీశైలం జలాశయంలోని 7 వేల 141 క్యూసెక్కుల వరదనీటిని వినియోగించి 3.126 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు.

## అన్నవరం లో కొత్త భవనాలు ప్రారంభం

అన్నవరం జూలై 16, (న్యూస్ పల్స్)ప్రముఖ పుణ్యక్షేత్రమైన తూర్పుగోదావరి జిల్లా సత్యదేవుని సన్నిధిలో సుమారు 13 కోట్ల వ్యయంతో దేవస్థానం నిర్మించిన భవనాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రసాదం తయారీ కేంద్రం, ఉచిత వివాహ కల్యాణ వేదిక, గుడా నిధులతో నిర్మించిన భారీ షెడ్డు,40 లక్షలతో నిర్మించిన వార్షిక కల్యాణ వేదికలను టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, దేవదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. వైభవంగా జరిగిన ప్రారంభోత్సవానికి వచ్చిన టిటిడి మాజీ చైర్మన్ వై. వి. సుబ్బారెడ్డితో పాటు జిల్లా ఇన్చార్జ్ మంత్రి ధర్మాన కృష్ణదాస్,దేవాదాయా,ధర్మదాయ మంత్రి వెల్లంపల్లి శ్రీనివసరావులు పాల్గొన్నారు.వీరికి ప్రభుత్వ విప్ దాడిశెట్టి రాజా, ప్రతిపాదు ఎమ్మెల్యే పర్వత ప్రసాద్, పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబులు స్వాగతం పలికారు.ప్రారంభోత్సవం అనంతరం స్వామివారిని ప్రముఖులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ పూజారులు వీరికి స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు.

## చంద్రబాబు నిర్ణయానికి కట్టుబడి ఉంటా

**స్పష్టం చేసిన బొలినేని**

నెల్లూరు తెలుగుదేశం పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏ ఆదేశాలిస్తే ఆ ఆదేశాలు పాటించడానికి సిద్ధంగా వున్నానని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొలినేని రామారావు స్పష్టం చేశారు . కావలి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గా మిమ్మల్ని నియమిస్తున్నారని వస్తున్న వార్తల్లో నిజమెంత ? అని శుక్రవారం ఉదయం న్యూస్ ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బొలినేని పై విధంగా సమాధానమిచ్చారు . శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్న నానుడిలా చంద్రబాబు వెళ్ళమని చెప్తేనే కావలి నియోజకవర్గం ఇన్చార్జ్ బాధ్యతలు స్వీకరిస్తానని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు .జిల్లా నాయకులు కొంతమంది కూడా కావలి ఇన్చార్జ్ విషయాన్ని ప్రస్తావించారని , వారికి కూడా బాస్ ( చంద్రబాబు ) ఎలా చెబితే అలా నడుచుకుంటానని చెప్పానన్నారు . అలాగే ఉదయగిరి నియోజకవర్గంలోనూ , కావలి నియోజకవర్గంలోనూ తనకు సన్నిహితులు , శ్రేయోభిలాషులు , మిత్రులు , అభిమానులు వున్నారని - వారిని కూడా సంప్రదించి వారి అభిప్రాయాల్ని కూడా పరిగణలోకి తీసుకుంటానని తెలియ జేశారు . కావలి నాకు స్వంత ఊరు లాంటిదని , కావలిలోని ఏబీఎమ్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివానన్నారు .బొలినేని రామారావు తన మాటల్లో కావలి ఇన్చార్జ్ పదవిపట్ల మోజు ఉన్నట్లు చెప్పకపోయినా - విముఖత వ్యక్తం చేయలేదు . దీన్నిబట్టి చంద్రబాబు అనుమతిస్తే మాత్రం - కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బాధ్యతలు బొలినేని చేపట్టే అవకాశం కన్పిస్తుంది .

## సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి గిరిజన సమస్యలు

**అరకు ఎంపీ మాధవి**

విశాఖపట్నం జూలై 16, (న్యూస్ పల్స్)అరకు ఎంపీ గోడ్డేటి మాధవి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో పలు సమస్యలపై చర్చించారు. ప్రపంచ దేశాలలో రాబోయే రోజుల్లో కరోన థర్డ్ వే ముప్పు ఉన్నట్లు వైద్య నిపుణులు చెపుతున్న సందర్భంగా చిన్న పిల్లలపై ప్రభావం ఎక్కువ ఉంటుందని నిపుణుల మాట ప్రకారం ముందస్తు చర్యలలో భాగంగా ఏజన్సీ ప్రాంతంలో ఉన్న ప్రతి ఆసుపత్రిలో పెడియాట్రిక్ వార్డ్ లను త్వరగా అందుబాటులో నికి తీసుకురావలని కోరారు. 2008 డిఎస్సి అభ్యర్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, జీవో3 పునరుద్ధరణ చేయాలని తదితర అంశాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని ఎంపీ మాధవి కోరారు.

## తొలిసారిగా దిశ వాహనంలో దర్యాప్తు

విజయవాడ జూలై 16, (న్యూస్ పల్స్) కృష్ణా జిల్లా కైకలూరు దానగూడెం లో మైనర్ బాలికను వివాహం చేసుకుంటానని మోసగించి గర్భవతి ని చేసి తర్వాత గర్భ స్రావం చేయించడం తో ఈ నెల 14 న బాధితులు కైకలూరు పోలీసులు ను ఆశ్రయించారు. ఈ కేసును ముందుగా గుడివాడ డీఎస్పీ దర్యాప్తు చేసి దిశా చట్టం కు అప్పగించారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశిల్ ఆదేశాలు మేరకు దిశా చట్టం డిఎస్పీ రాజీవ్ కుమార్ జిల్లాలో తొలిసారిగా దిశా వాహనం లో విచారణ చేపట్టారు. బాధితులకు సత్వర న్యాయం చేయడానికి తొలిసారిగా వాహనం కైకలూరు కి రావటం జరిగింది అన్నారు. కేసు విచారణ అనంతరం బాధితుల కు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కైకలూరు పట్టణ సీఐ, నాయుడు, పట్టణ మహిళా ఎస్.ఐ గాయత్రీ, దిశా చట్టం మహిళా ఎస్.ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కబాడీ పాలెంలో 3 విడతలుగా ఆనందయ్య మందు పంపిణీ

నెల్లూరు జూలై 16, (న్యూస్ పల్స్)స్థానిక 51 వ డివిజన్ కపాడిపాళెం నందు ఆనందయ్య కరోనా నివారణ మందు 3 విడతలుగా బొణిగి ఆనందయ్య పంపిణీ చేశారు.కపాడిపాళెం(కె.పి.) హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యములో ఆనందయ్య కరోనా నివారణ మందును ఆనందయ్య జన్మదిన సంబరాలు చేయడం జరిగింది.అనంతరం 3వ విడతగా కపాడిపాళ్యెం , పెద్దబావి సెంటర్ నందు ఆనందయ్య మందు ఆనందయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆనందయ్యని కపాడిపాళ్యెం హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అనంతరం మందు పంపిణీ ఈ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , కరోనా విలయతాండవం చేస్తూ , ప్రపంచ దేశాలను వణికించిన తరుణంలో , శాస్త్ర విజ్ఞానులు సైతం చేతులెత్తేసిన తరుణంలో మేము నివారణ మందు తయారు చేసి ప్రజలందరికి ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. పేద మధ్యతరగతి కుటుంబాలు నివసిస్తున్న కపాడిపాళ్యెంలో నివారణమందు పంపిణీ చేయాలని కపాడిపాళ్యెం(కె.పి.) హెల్పింగ్ హ్యాండ్ వారి అభ్యర్ధన మేరకు కపాడీ పాలెం లో మందుపంపిణీకు కెపి హవల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు మమ్ములను సంప్రదించారని , వారి అభ్యర్ధన మేరకు 3 విడతలుగా మందు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భవిష్యత్ లో మేము మరిన్నీ వ్యాధులకు మందు తయారు చేసి ప్రజలందరికి ఉచితంగా పంపిణీ చేస్తామని దానికి ప్రజలందరి మద్దతు మాకు కావాలని కోరారు. ఈ సందర్భంగా కపాడిపాళ్యెం హెల్పింగ్ హ్యాండ్స్ వారికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కపాడిపాళ్లెం హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు, నిర్వాహకులు కైలాసం సతీష్ , ఆదిత్య , కావాలి సతీష్, ,చందవరం వెంకటేష్వర్లు చార్లీ , జయరాజ్ , లజపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నిషేదించాలి

**పెడలబుడు సర్పంచ్ దాసుబాబు**

విశాఖపట్నం జూలై 16, (న్యూస్ పల్స్) అరకు లోయ మండలం టౌన్ పరిధిలో ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన కలిగిస్తున్న పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టేలి.దాసు బాబు మాట్లాడుతూ ప్లాస్టిక్కవర్లు వాడుతున్న వాళ్లపై కఠిన చర్య తీసుకుంటము. 5 వేల నుంచి 50 వేల వరకు జరిమానా విధిస్తాం అని అన్నారు. వ్యాపారస్తులు, పర్యాటకులు సహకరించాలి. కరోన నేపథ్యంతో ప్రతిఒక్కరు మస్కులు ధరించాలి సామాజిక దూరం పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శేఖర్ బాబు మాజీ వైస్ ఎంపిపి పొద్దు అమ్మన, వార్డు మెంబర్లు, గ్రామ సచివాలయం సిబ్బంది , వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్షుద్ర పూజల పేరుతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ

**గొడ్డళ్లతో దాడి చేసుకున్న ఇరు వర్గాలు**

**నలుగురికి తీవ్ర గాయాలు**

అనంతపురం జూలై 16, (న్యూస్ పల్స్) క్షుద్ర పూజలు చేశారంటూ ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో నలుగురు తీవ్రంగా గాయపడిన ఘటన అనంతపురం జిల్లా పుట్టపర్తి నియోజక వర్గ పరిధిలోని ఓ.డి చెరువు మండలం చౌడంపల్లి లో జరిగింది. గ్రామానికి చెందిన లక్ష్మన్న కుమారుడు మునీంద్ర క్షుద్ర పూజలు చేశారనే నెపంతో అదే గ్రామానికి చెందిన రామాంజనేయులు వర్గం పరస్పరం దాడులకు దిగారు. కట్టెలు, గొడ్డళ్ళతో దాడులు చేసుకోవడంతో రామాంజనేయులు వర్గంలో ప్రసాద్, రామాంజనేయులు, ప్రదీప్, లక్ష్మన్న వర్గంలో లక్ష్మన్న లు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో వీరిని హుటాహుటిన 108 వాహనంలో కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గొడవకు కారణం అమ్మాయిలతో ఇవ్ టీజింగ్ కి పాల్పడుతున్న నేపథ్యంలో ఇరువురు దాడులు చేసుకున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక ఎస్ఐ గోపీని వివరణ కోరగా క్షుద్ర పూజలు ఏమి జరగలేదన్నారు. వ్యక్తిగత కక్షలతోనే పరస్పర దాడులు జరిగాయని ఇరువర్గాల పై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# మతిస్థిమితం లేని అమ్మాయి పై దాడి

శ్రీకాకుళం, జూలై 16, ( విభారె) శ్రీకాకుళం జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. పీకలదాకా మద్యం సేవించిన 15 మంది కామంతో కళ్ళు మూసుకుని మతిస్థిమితం లేని మహిళపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళ్తే... రాజాం మండలం పెనుబాక గ్రామంలో గురువారం రాత్రి ఓ వ్యక్తి పుట్టినరోజు వేడుకల్లో అతడి స్నేహితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరూ ఫుల్లుగా మద్యం సేవించారు. మత్తులో ఉన్న 15 మంది కన్ను సమీపంలోని బస్టాండ్‌లో పడుకున్న మతిస్థిమితం లేని మహిళపై పడింది.ఆమె నోరునొక్కి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లిన కామాంధులు మహిళపై అత్యాచారానికి యత్నించారు. బాధితురాలు కేకలు వేయడంతో భయపడిన వారు ఆమె తలపై బీరు సీసాతో కొట్టి పరారయ్యారు. స్థానికులు వెంటనే స్పందించి ఆ మహిళను సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితురాలి బంధువులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నలుగురు మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. అయితే నిందితుల్లో కొందరు అధికార పార్టీకి చెందిన వారు ఉండటంతో కేసు తప్పుదారి పట్టించేందుకు అధికార పార్టీ నేతలు పోలీసులపై ఒత్తిళ్లు తెస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పోలీసులు అసలు నిందితులను వదిలిపెట్టి వేరే వ్యక్తులను ఇందులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వెలుగులోకి సుహాసిని బాగోతాలు

తిరుపతి, జూలై 16, ( విభారె) యువకులను నమ్మించి పెళ్లిళ్లు చేసుకుని నగలు, డబ్బుతో ఉడాయించే కిలేడీ సుహాసిని ఆర్థిక మోసాలు మరిన్ని వెలుగులోకి వస్తున్నాయి. అవసరాల పేరుతో ఆమె ఎక్కడికక్కడ అప్పులు చేసి మోసం చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. సుహాసినినితిరుపతి పోలీసులు అరెస్టు చేశారన్న సమాచారం తెలుసుకున్న నెల్లూరు జిల్లాకు చెందిన వీరయ్య తిరుపతికి వచ్చి అలిపిరి పోలీసులను ఆశ్రయించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'సుహాసిని చిన్నప్పటి నుంచి నాకు తెలుసు. నాయుడుపేట మండలం కోనేటిరాజు పాళ్యానికి చెందిన మేనమామ వెంకటేశ్వర రాజుతో మొదటి వివాహమైంది. ఆయనకు ఆరోగ్యం సరిలేనప్పటి ఫొటోలు చూపి వైద్యం కోసం అప్పు అడిగింది. ప్లాట్ పేపర్లు చూపించి పది రోజుల్లో అమ్మి తీర్చేస్తానని రూ.2.17 లక్షల అప్పు తీసుకుంది. సకాలంలో చెల్లించకపోవడంతో పోలీసులను ఆశ్రయించాను.పోలీసుల సమక్షంలో అప్పు తిరిగిస్తానని నమ్మించి మూడేళ్లు ఎక్కడికో వెళ్లిపోయింది. భద్రాది కొత్తగూడెంకు చెందిన వినయ్, తిరుపతికి చెందిన మరో యువకుడిని మోసం చేసింది. మొదటి భర్తకు తెలిసే ఇవన్నీ జరుగుతున్నాయి. వాళ్ల చేతిలో మోసపోయిన వాళ్లు సుమారు 20-30 మంది వరకు ఉన్నారు. ఏవేవో కారణాలతో వారు బయటకు రాలేని పరిస్థితి. పోలీసులు నా డబ్బులు తిరిగి ఇప్పించాలి' అని వీరయ్య కోరారు. వీరయ్య ఫిర్యాదుతో అలిపిరి పోలీసులు సుహాసిని మోసాలపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# గెజిట్ పై ఆంధ్ర సై.. తెలంగాణ నై

విజయవాడ, జూలై 16, (( విభారె) ) కృష్ణా జలాలకు సంబంధించి కేంద్రం గెజిట్ విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ మంత్రులు బాలినేని శ్రీనివాస్, ఆదిమూలపు సురేష్ స్పందించారు. ఈ మేరకు కామెంట్స్ చేశారు. తొలుత ఈ అంశంపై మీడియాతో మాట్లాడిన బాలినేని.. కేంద్రం రాష్ట్రాలకు తండ్రి వంటిదని, ఇద్దరు పిల్లలు గొడవ పడుతుంటే తండ్రి న్యాయం చేసే విధంగా కేంద్రం నీటి పంపకాల విషయంలో గెజిట్ విడుదల చేసిందని పేర్కొన్నారు. కేంద్రం తీసుకున్న నిర్ణయంలో ఏమాత్రం తప్పు లేదన్నారు. ఇదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు తీరుపై మంత్రి బాలినేని శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణా ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలిస్తుంటే మాట్లాడని చంద్రబాబు.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేవిధంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడితే కేసీఆర్ ఓటుకు నోటు కేసు ముందుకు తీసుకువస్తారని చంద్రబాబుకు భయం పట్టుకుందని విమర్శించారు. ఇదిసమయంలో కేంద్ర గెజిట్‌పై మంత్రి ఆదిమూలపు సురేష్ కూడా ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణలో ఎన్నికల కోసమో.. ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొనేందుకో నీటి వివాదాన్ని తెరపైకి తీసుకువస్తున్నారని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా రావాల్సిన గ్లాసు నీటిని కూడా వదులుకోబోమని మంత్రి సురేష్ తేల్చి చెప్పారు. అలాగే ఒక్క గ్లాసు కూడా తమకు ఎక్కువ అవసరం లేదని వ్యాఖ్యానించారు. అన్ని ప్రాంతాలకు సమానంగా, న్యాయబద్ధంగా నీటిని తరలించాలనేదే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆకాంక్ష అని పేర్కొన్నారు. కేంద్రం సరైన సమయంలో.. సరైన ప్రకటన విడుదల చేసిందని మంత్రి సురేష్ పేర్కొన్నారు.తెలంగాణ నై విభజన చట్టం ప్రకారమే కృష్ణ, గోదావరి నదీ జలాల బోర్డుల నోటిఫికేషన్ జరిగిందని దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు చెప్పారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలు పెరగకుండా కేంద్రం కృష్ణా, గోదావరి బోర్డులను నోటిఫై చేయడం ఉపయోగపడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. దీనిని.. నీటి కేటాయింపుల విషయంగా చూడకూడదన్న ఆయన, ఇప్పటికే కేటాయించిన నీటిని బోర్డుల ద్వారా జరిగే నిర్వహణగా చూడాలన్నారు.విద్యుత్ ఉత్పత్తి, అక్రమ ప్రాజెక్టులు కడుతున్నారని పరస్పరం ఇరు తెలుగు రాష్ట్రాలు కేంద్రానికి లేఖలు రాస్తున్న నేపథ్యంలో కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసిందని రఘునందన్ రావు వివరణ ఇచ్చారు. రెండు రాష్ట్రాల పోలీసులు కొట్టుకోవడం, వివాదాలు పెద్దవి చేయకూడదనే కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆయన వివరించారు.

నదీ జలాల విషయాన్ని తెలంగాణ రాజకీయం చేయాలనుకుంటుందని దుబ్బాక ఎమ్మెల్యే విమర్శించారు.తెలంగాణా నీటి ప్రయోజనాల విషయంలో ఏడేళ్ళు మాట్లాడకుండా మౌనంగా ఉందని టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేసిన రఘునందన్ రావు, 2015 లో కృష్ణ నదీజలాల వాటాను ఏపీకి 66% తెలంగాణాకి 34% కింద హరీశ్ రావు ఒప్పుకున్నారు కాబట్టే.. ఇప్పుడు కేంద్రాన్ని అడగడానికి ఆయనకు ముఖం చెల్లడం లేదని రఘునందన్ రావు అన్నారు. నీటి విషయంలో తెలంగాణ బీజేపీని బద్నాం చేయాలని టిఆర్ఎస్ చూస్తుందని ఆయన విమర్శించారు.ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు, సమస్యల పరిష్కారం కోసం అపెక్స్ కౌన్సిల్ ముందుకు వచ్చి తమ వాదాన్ని కేసీఆర్ సర్కారు వినిపించాలన్నారు. ఇప్పటి వరకు జల వివాదాల విషయంలో కేంద్రం జోక్యం చేసుకోలేదని ఆయన చెప్పుకొచ్చారు. కేంద్రం జోక్యం తరువాత మాటమార్చి సుప్రీంకోర్టుకు వెళ్తామంటున్నారని, ప్రజాస్వామ్య బద్ధంగా తెలంగాణా ప్రభుత్వం తీసుకునే ఏ చర్యనైనా తాము స్వాగతిస్తామని ఆయన తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, విభజన హామీలపై పార్లమెంటులో ఎంపీలు గళం విప్పాలి

### ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షులు నాగ మధు యాదవ్ పార్లమెంట్ సమావేశాలలో ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావాలి

ఎమ్మిగనూరు జూలై 16,( విభారె) ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా కల్పించి, విభజన హామీలు అమలు చేయాలనే వివిధ అంశాలను ఆంధ్ర ప్రదేశ్ ఎంపీలు ఈనెల 19 నుంచి జరగనున్న పార్లమెంటు సమావేశాలలో ఆంధ్రప్రదేశ్ ఎంపీలు గళం విప్పాలని ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షులు నాగ మధు యాదవ్ శుక్రవారం స్థానిక కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం లో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న వైసిపి పార్టీలు తీరని అన్యాయం చేస్తున్నాయని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రత్యేక హోదా ఇస్తామని మాట తప్పిన ఈ ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఎద్దేవా చేశారు. ప్రత్యేక హోదా పై హామీతో గెలిచిన 22 మంది వైస్సార్సీపీ ఎంపీలు ప్రత్యేక హోదాపై పార్లమెంట్లో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పోరాడాలన్నారు . ప్రత్యేక హోదా రావడం తో పరిశ్రమలు వచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే మొదటి సంతకం హోదా పై చేస్తారని కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా సాధ్యమని తెలిపారు.జాబ్ క్యాలెండర్ ,జల వివాద సమస్యలు పరిష్కరించాలి... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల విడుదల చేసిన జాబ్ లెస్ క్యాలెండర్ ను వెనక్కితీసుకొని, అన్ని రకాల పోస్టుల భర్తీ తోమరొక క్యాలెండర్ను విడుదల చేయాలని, ఆంధ్ర తెలంగాణ రాష్ట్రంలో జల వివాద సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ వసతిగృహాల రాష్ట్ర కన్వీనర్ వీరేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ధోని బాల రాజు, మన్సూర్, మహేశ్వరయ్య, బాలు,రమేష్, అజయ్, చంద్రశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు

## నిలిచిపోయిన రాకపోకలు

నందిగామ జూలై 16,( విభారె) కృష్ణాజిల్లా నందిగామ మండలం దాములూరు కూడలి వద్ద వైరా,కట్టలేరు కు వరద నీరు చేరడంతో నందిగామ,వీరులపాడు మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తెలంగాణ రాష్ట్రం నుంచి వస్తున్న వరదకు వైరా, కట్టలేరు వాగులు పొంగిపొర్లుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే పై నుంచి వచ్చే వరదలకు ఈ రెండు మండలాల మధ్య రాకపోకలకు ప్రజలు ఎంతో ఇబ్బంది

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

తిరుమల,జూలై 16, (( విభారె) తిరుమల శ్రీవారి ఆలయంలో శుక్రవారంనాడు సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈవో డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి, అదనపు ఈవో శ్రీ ఎ.వి.ధర్మారెడ్డి పాల్గొన్నారు. కోవిడ్-19 నిబంధనలు పాటిస్తూ ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఉదయం 7 నుండి 9.30 గంటల వరకు బంగారువాకిలి ముందు గల ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయదేవేరులతో కూడిన శ్రీ మలయప్పస్వామివారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. మరో పీఠంపై స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన శ్రీ విష్వక్సేనులవారు దక్షిణాభిముఖంగా వేంచేపు చేశారు. అనంతరం ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు, బంగారువాకిలి వద్ద ఆస్థానంలో వేంచేపు చేసిన ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకొని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా విచ్చేశారు. శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో, అదనపు ఈవో ఇతర ఉన్నతాధికారులు వెంట వచ్చారు. నాలుగు పట్టు వస్త్రాలను మూలవిరాట్టుకు అలంకరించారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి మలయప్పస్వామివారికి, మరొకటి విష్వక్సేనులవారికి అలంకరించారు. తదనంతరం శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు తమ తలకు శ్రీవారి పాదవస్త్రంతో "పరివట్టం"(చిన్న పట్టుగుడ్డ) కట్టుకొని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి 'నిత్యైశ్వర్యోభవ' అని స్వామివారిని ఆశీర్వదించారు. ఆ తరువాత అర్చకులు శ్రీశ్రీశ్రీ పెద్దజీయంగారికి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయంగారికి, టిటిడి తరపున కార్యనిర్వహణాధికారి డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి కి 'లచ్చన' అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలించారు. హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాలచెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసింది.శ్రీరంగం నుండి తిరుమల శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పణ ఆణివార ఆస్థానం పర్వదినం సందర్భంగా తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీరంగం శ్రీ రంగనాథస్వామివారి ఆలయ అధికారులు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శుక్రవారం ఉదయం శ్రీ బేడి ఆంజనేయస్వామివారి ఆలయం పక్కన గల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి మఠంలో శ్రీవారి సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మఠం నుండి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా నాలుగు మాడ వీధుల ప్రదక్షిణగా ఆలయంలోకి తీసుకెళ్లారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వార్షిక లెక్కలు ప్రారంభించిన రోజు : టిటిడి ఈవో ఈ ఉత్సవం అనంతరం ఆలయం వెలుపల ఈవో డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారని చెప్పారు. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చిందన్నారు. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుండి టిటిడి వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవని తెలిపారు. , అమ్మవారు నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి శేఖర్‌బాబు, దేవాదాయ శాఖ కార్యదర్శి చంద్రమోహన్, కమిషనర్ కుమరగురుభరన్, శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ మారిముత్తు, టిటిడి సివిఎస్వో గోపినాథ్ జెట్టి, ఆలయ డెప్యూటీ ఈవో రమేష్‌బాబు, పేష్కార్ శ్రీహరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అనుష్క సినిమా సౌండింగ్ లేదేంటి..?



స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి - యువ హీరో నవీన్ పోలిశెట్టి కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కనుందని చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. దక్షిణాది అగ్ర కథానాయికగా వెలుగొందిన స్వీటీ.. స్టార్ హీరోతో కాకుండా కుర్ర హీరోతో జత కట్టడం ఏంటని అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. cరా రా కృష్ణయ్యc ఫేమ్ మహేష్ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ సంస్థ ఈ చిత్రాన్ని రూపొందించడానికి సిద్ధమయ్యారు.వయసులో తన కంటే పెద్దదైన ఓ మహిళ ప్రేమలో పడే కుర్రాడి కథాంశంతో రొమాంటిక్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తారని టాక్ వచ్చింది. అంతేకాదు ఇద్దరి పేర్లు కలిసొచ్చేలా ccమిస్ శెట్టి - మిస్టర్ పోలిశెట్టిcc అనే టైటిల్ కూడా ప్రచారంలోకి వచ్చింది. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన మరికొన్ని రోజుల్లో రానుందని చెప్పుకున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కకుండానే ఆగిపోయిందని ఫిలిం సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది.ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ లోనే సెట్స్ పైకి తీసుకెళ్లాలని మేకర్స్ ప్లాన్ చేసుకున్నారు. అయితే కోవిడ్ సెకండ్ వేవ్ వచ్చి బ్రేక్ వేసింది. ఇప్పుడు షూటింగులన్నీ యధావిధిగా జరుగుతుండటంతో జూన్ చివరి వారం నుంచి అనుష్క శెట్టి - నవీన్ పోలిశెట్టి సినిమా ప్రారంభమయ్యే అవకాశం ఉందని న్యూస్ వచ్చింది. కానీ ఇప్పుడు మాత్రం ఈ ప్రాజెక్ట్ విషయంలో మేకర్స్ పునరాలోచనలో పడ్డారట.అందుకే ఇప్పటివరకు సినిమాని అధికారికంగా ప్రకటించలేదని.. షూటింగ్ స్టార్ట్ చేయలేదని టాక్. దీనికి కారణాలు ఎంతో తెలియనప్పటికీ ప్రస్తుతానికైతే ఈ చిత్రాన్ని హోల్డ్ లో పెట్టారని అంటున్నారు. ఇందులో నిజమెంతో ఇంకొన్ని రోజుల్లో తెలియనుంది. కాగా cఅరుంధతిc cబాహుబలిc cరుద్రమదేవిc cభాగమతిc వంటి సినిమాలతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న అనుష్క.. చివరిగా 'నిశ్శబ్దంవ సినిమాలో కనిపించింది. ఓటీటీలో విడుదలైన ఈ రిజల్ట్ తో నిశబ్దంగా ఉంటూ వస్తున్న అనుష్క శెట్టి.. మరో చిత్రాన్ని అనౌన్స్ చేయలేదు.మరోవైపు cఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయc సినిమాతో హీరోగా మారి హిట్ అందుకున్న నవీన్ పోలిశెట్టి.. ఈ ఏడాది ప్రారంభంలో cజాతిరత్నాలుc వంటి బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం మూడు సినిమాలకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందని.. అవి కూడా పెద్ద నిర్మాణ సంస్థల్లో అని.. త్వరలోనే వెల్లడిస్తానని నవీన్ తెలిపారు.

# 37 ఏజ్ లోనూ కరోనా సోకినా ఈ కంబ్యాక్ కి హ్యాట్సాఫ్!



37 ఏజ్ లోనూ టీనేజీ మిసమిసలతో కుర్రకారు కంటికి కునుకుపట్టనివ్వని ట్రీటిస్తోంది కత్రిన. కానీ ఇటీవల ఈ భామ గ్లామర్ కించిత్ తగ్గిందనే అభిమానులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రిన.. తన స్నేహితుడు విక్కీ కౌశల్ కి కోవిడ్ సోకడంతో స్వీయనిర్బంధంలో చికిత్స పొందారు. చికిత్సతో వేగంగానే కోలుకున్నారు. వైరస్ ప్రభావంతో కత్రిన గ్లామర్ కూడా తగ్గింది. అయితే కత్రిన మళ్లీ జిమ్ కెళ్లి ఫిట్ అండ్ హాట్ గా తయారైన సంగతి వేరే..ఇటీవల జిమ్ చేసి తిరిగి ట్రాక్ లో పడ్డ కత్రిన పాత అందాలతో మరోసారి అలరిస్తోంది. కత్రిన లేటెస్ట్ ఫోటోషూట్ అందుకు సాక్ష్యం. తాజాగా కత్రిన ఫ్లోరల్ క్రాప్ టాప్ తో మెరుపులు మెరిపిస్తున్న వీడియో వైరల్ గా మారింది. తనదైన మార్క్ చిరునవ్వులతో కత్రిన రకరకాల భంగిమల్లో ఫోజులివ్వగా మాషప్ వీడియోని వైరల్ చేసారు.కెరీర్ మ్యాటర్ కి వస్తే.. అక్షయ్ కుమార్ -కత్రిన నటించిన సూర్యవంశీ విడుదల కావాల్సి ఉంది. తదుపరి కత్రిన టైగర్ 3లో నటిస్తోంది. అలాగే టైగర్ జిందా హై దర్శకుడు జాఫర్ తెరకెక్కించే మరో చిత్రంలో సూపర్ గాళ్ తరహా పాత్రలోనూ నటించనున్న సంగతి తెలిసిందే. టైగర్ సిరీస్ లో కత్రిన యాక్షన్ క్వీన్ గా వెలిగిపోతోంది. అందుకే తననే సూపర్ హీరోయిన్ గా మార్చేస్తున్నారు దర్శకుడు అలీ అబ్బాస్ జాఫర్.

# ముంబైలో సొంతిల్లు కొనుక్కున్న సౌత్ స్టార్లు

నెమ్మదిగా సౌత్ స్టార్లు బొంబాయిలో ఇల్లు కొనుక్కుని అక్కడా తమకంటూ ఒక అడ్డాను రెడీ చేసుకోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇప్పటికే ముంబై బ్యూటీ తమన్నా కు ఫేజ్ 3 సెలబ్స్ నివాసం ఉండే ఖరీదైన ఏరియాలో సొంత ఇల్లు ఉంది. తన తల్లిదండ్రులు కుటుంబంతో అక్కడే నివశిస్తుంది. ముంబై నుంచే చెన్నయ్ హైదరాబాద్ లను ఆపరేట్ చేయడం తమన్నా స్టైల్.ఇటీవలే రామ్ చరణ్ తన బిజినెస్ వ్యవహారాలు చక్కబెట్టుకునేందుకు ముంబై వెళితే ఇల్లు కావాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా కాస్ట్ లీ ఏరియా ఖర్ లో సముద్ర-ఫేసింగ్ వ్యూలో అద్భుతమైన అపార్ట్ మెంట్ ని కొనుక్కున్నారు.



లాంచింగ్ కూడా జరిగింది. 2015లోనే బన్ని ఒక పోష్ ఏరియాలో 2 బీహెచ్ కే అపార్ట్ మెంట్ కొన్నారు. పది రోజుల్లో రెనోవేషన్ చేయించారని కథనాలొచ్చాయి. ఇక కాజల్ అగర్వాల్ ముంబైలో సెటిల్డ్ హీరోయిన్. తన భర్తతో కలిసి ఇటీవల ఒక కొత్త ఇంటిలో ప్రవేశించిన సంగతి తెలిసిందే.ఇక ఇటీవల వరుసగా హిందీ చిత్రాలతో బిజీ అయిపోయిన రష్మిక మందన ముంబైలోని ఒక ఇంటిని సొంతం చేసుకోవాలనుకుందిట. ఇటీవల ఈ బ్యూటీ ఓ అపార్ట్ మెంట్ లోకి వెళ్లింది. కానీ అది అద్దె ఇల్లు మాత్రమే. కానీ అలా ఉండడం తనకు నచ్చడం లేదు. అందుకే రష్మిక ఇప్పుడు ముంబైలో ఇల్లు కొనాలని లక్ష్యంగా పెట్టుకుంది. మిషన్ మజ్ను- గుడ్ బాయ్ లాంటి చిత్రాలతో పాటు మరో మూడు హిందీ చిత్రాలకు రష్మిక సంతకాలు చేసి స్పీడ్ మీద ఉంది. అందుకే వేగంగా ఇల్లు కొనుక్కుని ముంబైలో సెటిలవ్వాలని భావిస్తోంది. అలా చేస్తే స్టార్ హోటల్ లో ఇన్ సెక్యూర్డ్ గా బస చేయాల్సిన అవసరం ఉండదు. రాశీ ఖన్నా సహా పలువురు సౌత్ లో పాపులరైన కథానాయికలు .. పలువురు టాప్ రేంజ్ యాంకర్లు ముంబైలో రియల్ వెంచర్లలో పెట్టుబడులు పెట్టారని ఇంతకుముందు కథనాలు రావడం సంచలనమైంది.ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏమంటే చాలామంది స్టార్లు తమకు వచ్చే ఆదాయాన్ని తెలివిగా అపార్ట్ మెంట్ లు విల్లాలు భారీ భవంతులపై ఇన్వెస్ట్ చేస్తుంటారు. స్థిరాస్తి రంగం తో పాటు షేర్ మార్కెట్ ని కూడా ఆశ్రయిస్తారని ఓ షేర్ బ్రోకర్ వెల్లడించారు.

# ప్లీజ్ రౌడీ.. తమ్ముడిలా ట్రై చేయొచ్చుగా!!

విజయ్ దేవరకొండ హీరోగా ప్రస్తుతం లైగర్ సినిమా రూపొందుతున్న విషయం తెల్సిందే. పూరి జగన్నాద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఆ సినిమా ప్రారంభం అయ్యి దాదాపుగా రెండేళ్లు కావస్తుంది. కరోనా కారణంగా షూటింగ్ ముందుకు సాగడం లేదు. కరోనా సెకండ్ వేవ్ కారణంగా నిలిచి పోయిన



షూటింగ్ ను పునః ప్రారంభించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరో వైపు జూనియర్ రౌడీ స్టార్ ఆనంద్ దేవరకొండ మాత్రం దూసుకు పోతున్నాడు. మొదటి సినిమా దొరసాని తర్వాత కాస్త గ్యాప్ ఇచ్చినా ఆ తర్వాత మాత్రం గ్యాప్ రాకుండా జాగ్రత్త పడుతున్నాడు.ఆనంద్ దేవరకొండ రెండవ సినిమా మిడిల్ క్లాస్ మెలోడీస్ ను డైరెక్ట్ ఓటీటీ ద్వారా విడుదల చేశారు. ఆ సినిమా తో కాస్త పాజిటివ్ టాక్ ను జూనియర్ దేవరకొండ దక్కించుకున్నాడు. ఆ సినిమా తర్వాత వెంటనే పుష్పక విమానం సినిమాను ఆనంద్ దేవరకొండ చేస్తున్నట్లుగా ప్రకటన వచ్చింది. వెంటనే సినిమా షూటింగ్ కూడా ప్రారంభించారు.. సినిమా షూటింగ్ ను ముగించినట్లుగా ఇటీవలే యూనిట్ సభ్యులు తెలియజేశారు. పుష్పక విమానంను థియేటర్ రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నారు. పుష్పక విమానంను ముగించిన ఆనంద్ నాల్గవ సినిమాను ఇప్పటికే ప్రకటించాడు.ప్రముఖ టెక్నీషియన్ అయిన కేవీ గుహన్ దర్శకత్వంలో ఆనంద్ దేవరకొండ హీరోగా సినిమా రూపొందబోతుంది. ఇటీవలే సినిమాను ప్రకటించిన మేకర్స్ వెంటనే షూటింగ్ ను మొదలు కూడా పెట్టేశారు. నేడు సింపుల్ గా షూటింగ్ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సినిమాకు హైవే అనే టైటిల్ ను అనుకుంటున్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**